# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



## వార్త

సోమవారం 08, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు





## విద్యార్థుల్లో భావ వ్యక్తీకరణ నైపుణ్యం అవసరం

ఐఏఎస్ అధికారి సురేంద్ర కుమార్

16వ పేజీలో...

---



# తెలంగాణ మొత్తానికి అశ్వారావుపేట.. చివరైపోయింది

- ఆయిల్ రిఫైనరీ అందుకే దక్కకుండా పోతున్నది
- తేల్చి చెప్పిన వ్యవసాయ మంత్రి తుమ్మల
- "ఖమ్మం బ్రాండ్ వంటనూనె" ఆశయం నీరుగారింది
- పేరుకే పాలనాసౌలభ్యం
- మరి సిద్దిపేట అంత క్రూడాయిల్ ఉత్పత్తి చేయగలదా
- స్టేట్ సెంటర్లో ట్రేడింగ్ తేలికట
- కానీ క్రూడాయిలున్నది ఇక్కడ కదా
- ఈ రవాణా తడిసిమోపెడు కాదా
- ఇక్కడి సరుకు ఇక్కడే అమ్మేస్తామన్న మాట నిజమౌతుందా
- జాతీయ పారిశ్రామిక విధానాలు చెప్పిందేంటి
- ఈ నిర్ణయాలేంటి

**అశ్వారావుపేటప్రభాతవార్త :** రాబోయే మూడేళ్ళలో అశ్వారావుపేట..అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలు సాలీనా..,గరిష్ఠంగా 4లక్షల టన్నుల క్రూడాయిల్‌ని దిగుమతి చేసుకునే స్థాయికి ఎదుగుతాయి. మొదటినుంచీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలు "ఆయిల్‌పాం హబ్" గానే గుర్తింపు పొందిన విషయాన్ని మళ్ళీ చెప్పక్కర్లేదు. ఇది జగద్విదితం. ఈ కారణంచేతనే వంటనూనెల శుద్ధి కర్మాగారాన్ని (రిఫైనరి) ఇక్కడే నెలకొల్పాలని, తద్వారా స్థానిక యువతకు ఉపాధితోపాటుగా..,మారుమూల ప్రాంతాన్ని సయితం అభివృద్ధిచెందిన నగరాల సరసన నిలబెట్టి "ప్రాంతీయ అసమానతలను" రూపుమాపడం వంటి మహోన్నతజాతీయాశయాలకు కొత్త ఊపిర్లు నింపాలని ఇక్కడి రైతాంగమంతా కోటి ఆశలు పెట్టుకుని బతుకుతున్నది.

స్థూలంగా చెప్పాలంటే 2016 సంవత్సరం నుంచీ ఆ కాంక్ష బలంగా పాతుకుపోయింది. ఇదో సెంటిమెంట్‌లా మారింది. అదే సంవత్సరం అప్పారావుపేట పామాయిల్ ప్రాసెసింగ్ యూనిట్ పురుడుపోసుకున్నప్పుడు కూడా తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా ఉన్నారు. ఆయన కృషితోనే ఇది ఆనాడు సాకారమైంది. ఆ సందర్భంలో ఆయన అన్నమాటలు ఇప్పటికీ రికార్డుల్లో ఉన్నాయి. "ఖమ్మం బ్రాండ్" పేరుతో మన క్రూడాయిల్‌ని మనమే శుద్ధిచేసుకుని మార్కెట్ చేద్దామని ఆయన ఆరోజున చాలా గట్టిగా నొక్కి చెప్పారు.

16 లో..

---





# ఖజానాకు కన్నం వేద్దాం.. కలిసిరండి

- దళారులకు బంపర్ ఆఫర్ ఇస్తున్న భూసేకరణ అధికారులు
- మణుగూరు ఓసీ విస్తరణలో భూనిర్వాసితుల పరిహారాన్ని కాజేసేందుకు వ్యూహం

**పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, సెప్టెంబర్07 :** ప్రభుత్వ ఖజానాను భద్రంగా కాపాడాల్సిన ప్రధాన బాధ్యత కలిగిన ఉన్నతాధికారి ఒకరు కిందిస్థాయి సిబ్బందితో కుమ్మక్కై ఖజానాకు కన్నం వేసేందుకు భారీప్రణాళిక సిద్ధం చేసుకున్నారు.

సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో మణుగూరుఓసీ విస్తరణ కోసం చేపట్టనున్న భూసేకరణకు సంబంధించి విడుదల కాబోతున్న నిధులను పక్కా ప్రణాళికతో నిర్వాసితుల నోట్లో మట్టికొట్టి

2 లో..

---



# పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 7 - ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న

6వ పేజీలో...


హృదయపూర్వక శుభాకాంక్షలు



ఓం గం గణపతయే నమః

ఎస్‌పిజిసిటి ఆధ్వర్యంలో ఎస్‌జియూసీ నిర్వహించిన 23వ గణేష్ నవరాత్రులలో గణేష్ లడ్డూను వేలంలో రూ.4,05,000లకు దక్కించుకున్న

శ్రీ మందపాటి కేశవరెడ్డి మరియు మిత్రబృందం

వారికి హృదయపూర్వక శుభాకాంక్షలతో..

సత్తుపల్లి గణేష్ ఉత్సవ కమిటీ(ఎస్‌జియూసీ)

శ్రీ ప్రసన్న గణపతి ఛారిటబుల్ ట్రస్ట్(ఎస్‌పిజిసీటీ)

| | |
|---|---|
| శ్రీగుడిపూడి గాంధీ | సిరి జ్యూయలరీస్ సత్తుపల్లి |
| శ్రీనాయుడు వెంకటేశ్వరరావు | శ్రీలక్కినేని ప్రసాద్ |
| శ్రీచేతన్ సింగ్ భయ్యాల్ | శ్రీవేమ రామకృష్ణారావు |
| శ్రీదండు రామారావు | శ్రీమట్ట అజయ్‌కుమార్ |
| శ్రీమత్తి విష్ణు | శ్రీబోడెంపూడి బాలయ్య |
| శ్రీబేతిని శేషగిరిరావు | శ్రీమల్లూరి అంకమ్మరాజు |
| శ్రీసింగరాజు రవిరాజు | శ్రీభేతిని బ్రహ్మజి |
| శ్రీభీంరెడ్డి ప్రసాద్‌రెడ్డి | శ్రీప్రసన్న గణపతిపీఠం స్వాములు |

హిందూ భక్త మండలి మరియు మిత్రబృందం

## ఖజానాకు కన్నం వేద్దాం.. కలిసిరండి...

(మొదటి పేజీ తరువాయి..)

ఖజానా ఖాళీ చేసేందుకు భూసేకరణ అధికారులుగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ వ్యవస్థ గ్రామాలవారీగా దళారులను ఏర్పాటుచేసుకొని తప్పుడు పేర్లతో నిర్వాసితుల పరిహారాన్ని కాజేసేందుకు వ్యూహం పన్నుతున్నారు. ఇందుకుగాను వారు ఏర్పాటుచేసుకున్న దళారీ వ్యవస్థకు భారీ ఆఫర్లు ఇచ్చేస్తున్నారు. భద్రాద్రి జిల్లాలో ఇంతకు మునుపెన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో పరిహారం భారీగా పెరగడంతో అధికారులు ఆశలు కూడా అంతకు రెండింతలై పెద్దఎత్తున కోట్లు కొల్లగొట్టేందుకు సిద్ధమయ్యారు. మణుగూరుఓసీ ప్రారంభంలో రూ.2.7లక్షలు మాత్రమే ఎకరా పట్టా భూమికి పరిహారం చెల్లించగా.. తాజాగా ఇదే ఓసీ విస్తరణ కోసం దశలవారీగా జరిగిన పెసా గ్రామసభలు, రైతుల అభిప్రాయాలు, డిమాండ్ల మేరకు పరిహారాన్ని రూ.22.50లక్షలు ఎకరాకు చెల్లించేవిధంగా ప్రభుత్వం ముందుకు వచ్చింది. దీనితో పాటు ఆర్అండ్ఆర్ పథకంలో భాగంగా రూ.5.5లక్షలు చెల్లించేందుకు సింగరేణి సంస్థ నిధులు మంజూరుచేసింది. ఈ నేపథ్యంలో పట్టాదారుల సంఖ్యను యదావిధిగా ఉంచి అనుభవదార్లుగా ఒక్కో ఎకరాను 10 నుంచి 12 మంది అనుభవిస్తున్నట్లుగా నఖిలీ పత్రాలు సృషించి నిర్వాసితుల సంఖ్యను భారీగా పెంచేందుకు భూసేకరణ అధికారులే కొత్తమార్గాలు వేసి దళారులతో రైతుల భూములను ముక్కలు, చెక్కలుగా చేసి ఆర్అండ్ఆర్ పథకం పరిధిని ఊహించని రీతిలో పెరిగే విధంగా రికార్డులు తయారుచేస్తున్నారు. ప్రాథమిక అంచనాలను మించి పరిహారం కోట్ల రూపాయలు దాటేవిధంగా జరుగుతున్న తంతులో నఖిలీ పత్రాల తయారీకి దళారులు రోజూవారీగా లక్షలు కూడబెట్టుకుంటుండగా వాటిని ఆమోదిస్తున్నామంటూ సంబంధిత భూసేకరణ ఉన్నతాధికారి, సర్వేసిబ్బంది ఒక్కో ఆర్అండ్ఆర్ ప్యాకేజీ చెల్లింపునకు గాను ముందస్తుగానే భారీఎత్తున ముడుపులు అందుకుంటున్నారు. 813ఎకరాల భూసేకరణ జరగాల్సి ఉండగా 145ఎకరాల అటవీభూమి మినహాయిస్తే మిగిలిన భూమిలో ప్రభుత్వ ఆక్రమణ, పట్టాభూములకు రెండు రూపాల్లో పరిహారం చెల్లించాల్సి ఉంది. ప్రభుత్వ భూమి ఆక్రమితదారుల సంఖ్యను కూడా మరింతగా పెంచేందుకు రెవెన్యూ సిబ్బందితో భారీఎత్తున చీకటి ఒప్పందాలు జరుగుతున్నాయి. మణుగూరుఓసీ విస్తరణ కోసం జరుగుతున్న భూసేకరణను సింగరేణి సంస్థ రూ.464కోట్ల మేర అన్నిరకాల పరిహారాలు, ప్రత్యామ్నాయ విధానాలకు కేటాయించడం జరిగింది. ఇందులో ఇప్పటికే సుమారు రూ.100కోట్ల మేర జాబితాలో లేని వ్యక్తులను నిర్వాసితులుగా చూపించి ఆర్అండ్ఆర్, పరిహారం పేరుతో దోచుకునేందుకు దళారులతో కలిసి ప్రధాన అధికారి పక్కా రికార్డులు తయారుచేసే పనిలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. మణుగూరుఓసీ ప్రారంభం నుంచి భూసేకరణ పేరుతో స్థానిక రైతుల నుంచి భూములు సేకరించే ప్రక్రియలో నిఖార్సైన నిర్వాసితుల నోళ్లు కొట్టి ఖాజేసిన డబ్బుకు ఇప్పటివరకు లెక్కతేలని డబ్బు రూ.25కోట్లకు పైనే ఉండగా.. తాజాగా పెరిగిన పరిహారంతో ఈ దోపిడీ రూ.100కోట్ల మార్కును దాటే అవకాశముందని రైతులు ఆరోపిస్తున్నారు. మణుగూరుఓసీ విస్తరణ పేరుతో తయారుచేస్తున్న నిర్వాసితుల జాబితాకు రెవెన్యూ రికార్డులకు ఎక్కడా పొంతనలేదని, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న అధికారులు రెవెన్యూ కార్యాలయం సాక్షిగా చర్చించుకుంటున్నట్లు తెలియవచ్చింది. దళారీ వ్యవస్థకు దన్నుగా నిలుస్తున్న భూసేకరణ ఉన్నతాధికారిపై గతంలోనూ అనేక అవినీతి ఆరోపణలు, వాటిమూలంగా సస్పెండ్ అయిన సందర్భాలు కూడా ఉన్నట్లు తెలిసింది. వాస్తవ లబ్ధిదారుల జాబితా కాకుండా అక్రమార్కులు నిర్వాసితులుగా నమోదవుతున్న ప్రక్రియకు సంబంధించి ఫిర్యాదులు కోకొల్లలుగా వస్తున్నాయి. జిల్లా ఉన్నతాధికారులు సింగరేణి ఎస్టేట్ అధికారులు ఈఆరోపణలపై దృష్టిసారించాలని కోరుతున్నారు.

# ఆ ఇద్దరు నయ వంచకులే

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

**రైతుల పక్షాన సాగునీటి కోసం పాదయాత్ర**

**వెంకటాపురం నుండి నష్కల్ వరకు సాగిన పాదయాత్ర**



ఐనవోలు,ప్రభాతవార్త

సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇద్దరు నమ్మిం చి మోసం చేసే నయ వంచకు లేనని మాజీ మంత్రి ఎర్రబెల్లి ద యాకర్ రావు ఘాటుగా విమ ర్శించారు.స్టేషన్ ఘన్ పూర్ ని యోజకవర్గ పరిధి ఐనవోలు మండలం వెంకటాపురం గ్రా మం నుండి నష్క ల్ వరకు రై తుల పక్షాన సాగునీటి కోసం మాజీ ఎమ్మెల్యే తాటికొండ రా జయ్య చేపట్టిన పాదయాత్ర ను మాజీ మంత్రి ఎర్రబెల్లి ద యాకర్ రావు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భం గా మాజీ మంత్రి ఎర్రబెల్లి మా ట్లాడారు.సీఎం రేవంత్ రెడ్డి,ఎ మ్మెల్యే కడియం శ్రీహరి ఇద్దరు తనతో తిరిగిన వారేనని వారి బుద్ధి ఎట్లాంటిదో తెలుసని,తు పాకి రామన్న,పిట్టల దొర మా టలు చెప్పి ప్రజలను మోసం చేశారన్నారు.ఎన్నికల్లో అధికా రం కోసం హామీలు ఇచ్చి అమ లు చేయకుండా మాయ మాట లు చెబుతూ కాలయాపన చే స్తున్నారని మండిపడ్డారు.దేవా దుల కాలువల్లో సాగునీరు లేక యూరియా కోసం రైతులు అరి గోసలు పడుతున్నారన్నారు.అవినీతి ఆక్రమణలో ప్రజల సొమ్ము దోసుకుంటూ వారి స మస్యలను పరిష్కరించకుండా గాలికి వదిలేస్తున్నారని ధ్వజ మెత్తారు.దేవాదుల ప్రాజెక్టులు ఉప్పుగల్లు,చెన్నూరు,పాలకుర్తి రిజర్వాయర్ల పై రీ ఎస్టిమేషన్ల పేరిట 1000 కోట్లకు అదనంగా పెంచి ఎక్కడి పనులు అక్కడే దివాలా తీసినట్టు ఉంచారన్నా రు.పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదన్నారు. ప్రభుత్వం ఇకనైనా మొద్దు నిద్ర మేల్కొని తక్షణమే ఆ పనులను పూర్తి చేసి రైతుల కు సాగునీరు అందించాలన్నా రు.బీఆర్ఎస్ హాయంలో 104 కోట్లతో 3ఎత్తిపోతల ప్రాజెక్టులు మంజూరు కాగా పెండింగ్ లో ఉన్నాయన్నారు.పెండింగ్ బిల్లు లు,రీ డిజన్ ఎస్టిమేషన్ పేరిట కాంగ్రెస్ వాళ్లు కమిషన్లకు కక్కు ర్తి పడి పనులు ముందుకు పో నివ్వడం లేదని విమర్శించా రు.రాష్ట్రంలో కరెంటు కోతలు, సాగునీరు తిప్పలు ,యూరియా కొరత వరి కొనుగోళ్ల, అరకొర రుణ మాఫీతో రైతులు ఇబ్బం ది పడుతున్నారన్నారు.రాబో యే ఎన్నికల్లో కాంగ్రెస్ కు తగిన బు ద్ధి చెప్పేందుకు ప్రజలు సి ద్ధం గా ఉన్నారన్నారు. రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఏనుగుల రా కే ష్ రెడ్డి, మండల పార్టీ అధ్య క్షులు తంపుల మోహన్, వివిధ మండలాల నాయకులు,గ్రా మాల సీనియర్ నాయకులు , తాజా,మాజీ కార్పొరేటర్లు, కా ర్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.

# అన్నదాతలకు తప్పని యూరియా కష్టాలు

**-మధ్యరాత్రి నుండి క్యూ లైన్‌లో రైతులు**

**-మా గోడును పట్టించుకునే వారే లేరా....!**

నల్లబెల్లి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

ఆరు కాలం కష్టపడి అందరికీ అన్నం పెట్టే అన్నదాతకు యూరియా తిప్పలు తప్పడం లేదు అంటే అది నిజమే అనుకోవాలి. యూరియా ఎప్పుడు వస్తుందో ఎప్పుడు మాకందుతుందో అని ఆందోళనకు గురవుతున్న రైతులు అర్ధరాత్రి నుండి క్యూలైన్లో ఉండి యూరియా కొనుక్కోవాల్సి న పరిస్థితి ఏర్పడిందని అన్నదాతలు వాపోయిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి యూరియా లోడ్ వచ్చిందని తెలియడంతో మండల కేంద్రం తో పాటు సమీప గ్రామాల అన్నదాతలు శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఆడ మగ అనే భేదం లేకుండా క్యూలైన్లో నిలబడి తెల్లవారులు ఎప్పుడు యూరియా అందుతుందో అని ఎదురుచూస్తూ ఉన్నామని అన్నదాతలు పేర్కొన్నారు. మరోపక్క స్థానిక రైతు వేదికలో మండల వ్యవసాయ శాఖఅ అధికారి బన్న రజిత తో పాటు సిబ్బంది రైతన్నలను క్యూలో నిల్చోబెట్టి రైతులకు టోకెన్లను అందించారు. ఇక్కడ టోకెన్ తీసుకొని వెళ్లి ప్రాథమిక వ్యవసాయ సహకారంలో మళ్లీ క్యూ లైన్ లో నిలబడి వారికి సంబంధించిన వ్యవసాయ పత్రాల కార్డులు చూపిస్తూ ఒకే ఒక్క యూరియా తీసుకోవాల్సి న పరిస్థితి నెలకొందని తెలిపారు. వృద్ధులు వికలాంగులు చిన్నపిల్లలు సైతం లైన్లో నిలబడాల్సి న దుస్థితి నెలకొందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యూరియా బస్తాల కోసం పడిగాపులు కాస్తున్న సమయం వల్ల వ్యవసాయ పనులు చేసుకోలేక పోతున్నామని పలువురు రైతుల పేర్కొన్నారు. ఈ సమస్య తలెత్తడానికి కారణము ప్రభుత్వమేనని ముందస్తు యూరియా ఎంత కావాలో అంచనా వేయకపోవడమే ఈ అన్నదాతల కష్టాలకు నిదర్శనమని పలువురు రైతులు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది రైతులు మార్పు అంటే ఇదేనా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ మా గోడు అటు పాలకులు ఇటు అధికారులు పట్టించుకోరా అని రైతన్నలు దీనంగా తమ బాధను వెల్లపించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు పాలకులు అన్నదాతలకు అవసరమైనన్ని యూరియా బస్తాలు ఎలాంటి క్యూలైన్ లేకుండా అందుబాటులో ఉంచాలని వీటితోపాటు ఏ ఆంక్షలు లేకుండా యూరియా బస్తాలు నేరుగా రైతన్నలకు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాజకీయాల కతీతంగా రైతన్నలము ఏకమై ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టి యూరియా బస్తాలు వచ్చేవరకు పోరాడుతామని పలు గ్రామాల రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఓ పక్క క్యూ లైన్ లో రైతులు యూరియా బస్తాలు మళ్లీ దొరుకుతాయో లేదో అని ఒకరినొకరు తోసుకుంటూ వెళ్లడంతో వెళ్లడంతో కొద్దిసేపు తోపులాట జరగడంతో స్థానిక ఎస్సై వి గోవర్ధన్ సిబ్బందితో రైతు వేదిక వద్దకు వెళ్లి రైతులను సమన్వయపరిచి క్యూ లైన్ లో నిలబెట్టి టోకెన్లను క్రమ పద్ధతిగా రైతులకు అందించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో యూరియా బస్తాలు పూర్తిగా అయిపోవడంతో మిగిలిన సుమారు 100 మంది రైతులకు మరోచోట టోకెన్ల పద్ధతి ద్వారా అటు వ్యవసాయ శాఖ అధికారులు పోలీస్ లు వెంట ఉండి యూరియా బస్తాలు ఇప్పించారు.. అనంతరం వచ్చిన అన్నదాతలకు యూరియా బస్తాల స్టాక్ లేదని తెలియడంతో అన్నదాతలు దిగాలుగా వెని తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ సమస్యను జటిలం చేయకుండా పరిష్కరించి అన్నదాతల యూరియా కష్టాలను విముక్తి చేయాలని పలువురు రైతులు పేర్కొన్నారు.

# అనుమతి లేకుండా కెనాల్ మొరమును తరలింపు

రాయపర్తి ప్రభాతవార్త సెప్టెంబర్ 7

జెసిబి సహాయంతో మొరాన్ని తవ్వి సొమ్ము చేసుకుంటున్నా అక్రమార్కులు.ఇంత చేస్తున్న అధికారులు కళ్ల మూసుకుంటున్నారని కక్కర్తి పడుతున్నారని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.ఇంత జరుగుతున్న ఇటువైపు అధికారులు కన్నెత్తి చూడడం లేదు.రాయపర్తి : ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలంలోని మొరాన్నీ జెసిపి ల సహాయంతో తవ్వకాలు జరిపి అక్రమార్కులు జేబులు నింపుకుంటున్న సంఘటన రాయపర్తి మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని గుబ్బడి తండాలో ని ప్రాంతంలో ఇరువైపులా మట్టిని కొందరు జెసిబి సహాయంతో తవ్వి పెద్ద పెద్ద లారీలు మోరాన్ని అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఒక లారీ వేయి ల్లో వసూలు చేస్తూ లక్ష ల లో అక్రమంగా సంపాది స్తున్నారు. పది లారీలు ఉపయోగించి గంటల వ్యవధిలో సుమారు 1000 కి పైగా ట్రిప్పులు మొరాన్ని తరలిస్తున్నారు. అధికారులు అనుమతి తీసుకుని మట్టి తవ్వకాలు చేసుకోవాల్సి ఉండగా ఎలాంటి అనుమతి లేకుండా తవ్వకాలు చేసి అక్రమార్కులు డబ్బులు సొమ్ము చేసుకుంటున్నారు. మండల శివారు నుండి వరంగల్ నాయుడు పంపు వరకు ఇష్టారాజ్యంగా జరుపుకుంటున్నారు. కెనాల్ కి భద్రత ఇరువైపులా ఉండే మట్టిని తవ్వడంతో కేనాలు కాలువ భవిష్యత్తులో దెబ్బతినే అవకాశం ఉంటుందని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారూ. దీంతో పాటు కేనాలకు ఇరువైపులా ఉన్న భూ యజమానులు వారు జెసిబిల సాయంతో తవ్వి మొరం అమ్మి ఒకవైపు భూమిని సొమ్ము చేసుకుంటున్నారు. దీంతోపాటు కెనాల్ కు కట్ట బాగా బద్రత ఉన్న మట్టిని తొలగిస్తూ పక్కనే ఉన్న వారి వ్యవసాయ భూమికి కలుపు కుంటున్నారు. ఇలా ఎవరికీ తోసినట్లు వారు కెనాల్ ఇరువైపులా ఉన్న మట్టి కుప్పలను తొలగిస్తూ కేనాలని ప్రమాద స్థాయి కి పడేవిధంగా చేస్తున్నారు. ఏదిఏమైనా అధికారులు ఇప్పటికైనా తక్షణమేస్పందించి అక్రమార్కుల పై చర్య తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# వీణవంకలో యూరియా కై బారులు తీరిన రైతులు...

### -- తన ఖాతాదారులకు పంపిణీ చేసిన యజమాని

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి ఎరువుల దుకాణానికి శనివారం



సాయంత్రం 200 బస్తాల యూరియా రాగా షాప్ యజమాని మల్లారెడ్డి వరుసలో నిలబడ్డవారికి టోకెన్ ద్వారా పంపిణి చేశారు. మరిన్ని బస్తాలు ఉన్నాయని రైతులు షాపు యజమాని మల్లారెడ్డి తో వాగ్వాదానికి దిగడంతో ఖాతాదారులకు ఇస్తావని ప్రశ్నించడంతో చేసేది లేక వెళ్ళిపోయారు.

# కనకదుర్గ యూత్ అసోసియేషన్ దేవి శరన్నవరాత్రి ఉత్సవ నూతన కమిటి ఎన్నిక

కమలాపూర్, ప్రభాత వార్త:

కనకదుర్గ యూత్ అసోసియేషన్ దేవి శరన్నవరాత్రి ఉత్సవ సమితి గూడూరు నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ కార్యవర్గంలో



అధ్యక్షులుగా నరిగే రాజు, ఉపాధ్యక్షుడిగా గాజుల నరేష్‌లు ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా కుమ్మరి ప్రశాంత్, గాలిబు శివ, ఉప్పు శివరాజు లు బాధ్యతలు చేపట్టనున్నారు. కోశాధికారిగా బయగాని సుమంత్, కార్యదర్శులుగా చల్లూరి పృద్విరాజ్, అవునూరి రంజిత్, గుడికందుల శ్రీను, కార్యవర్గ సభ్యులుగా ఉప్పుల అరుణ్, మామిడిశెట్టి ధనుంజయ్, బీరకుంట్ల రాకేష్, పొన్నం రాజు, బాషబోయిన అఖిల్, సహదారులుగా పాక తిరుపతిరాజ్, గాలిబు రజనీకాంత్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నరిగే రాజు మాట్లాడుతూ తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కమిటి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. యూత్ సభ్యులు తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ధ్యానంతో మానసిక ప్రశాంతత

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని ధ్యాన గురువు చింత అనిల్ కుమార్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని రాధాస్వామి సత్సంగ్ లో పిరమిడ్ సొసైటి ఆధ్వర్యంలో పౌర్ణమి ధ్యాన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుడు అన్ని విషయాలు నేర్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఎప్పుడైనా, ఎక్కడైనా ధ్యానం చేయవచ్చని, నిత్యం ధ్యాన సాధన చేయడంతో రోగాలు దరిచేరవని, ఒత్తిడి తగ్గి, మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరిని సమానంగా చూడాలని, మనల్ని మనం తెలుసుకోవడమే ధ్యానమని తెలిపారు. ఈ సందర్భంగా ధ్యాన గురువు అనిల్ ను పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాయిత రాములు, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, మురికి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# గొప్ప విప్లవ త్యాగమూర్తి విజయ్ శర్మ రాష్ట్ర నాయకులు పోలేబోయిన ముత్తయ్య

కామేపల్లి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామం లో భారత కమ్యూనిస్టు విప్లవకారుల స మైక్యతా కేంద్రం (మార్క్సిస్టు లెనినిస్టు) యు సి సి ఆర్ ఐ ( ఎంఎల్) పార్టీ ఆ ధ్వర్యంలో శిష్ట విజయ్ శర్మ సంస్మరణ సభ ను గ్రామీణ పేదల సంఘం గ్రామ కమిటీ కార్యదర్శి పోలెబోయిన రవి అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సంస్మరణ సభకు భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యతా కేంద్రం(మార్క్సిస్ట్ లెనినిస్టు) యు సి సి ఆర్ ఐ ( ఎం ఎల్ ) పార్టీ రాష్ట్ర నాయకులు పోలెబోయిన ముత్తయ్య పాల్గొని మాట్లాడుతూ దేశంలోని పేద బడుగు బలహీన వర్గాలను



దోచుకుంటున్న దోపిడి వ్యవస్థను, ఇలాంటి వ్యవస్థను విప్లవాత్మకంగా మార్పు జరగాలంటే ప్రజా ఉద్యమాల ద్వారా మాత్రమే ప్రజల మోలి క సమస్యలు భూమి, భుక్తి, విముక్తి పరిష్కా రం అవుతాయని అన్నారు. భూస్వామ్య విధానం రద్దు, దున్నేవానికి భూమి సాధించడం కోసం వ్యవసాయక విప్లవం ద్వారానే ఉద్యమాలు ముందు బలంగా కొనసాగుతాయని నమ్మి విశ్వసించిన వ్యక్తి విజయ్ ఎంతో ఉన్నతమైన చదువులు చదివిన అర్హతకు వచ్చిన ఉద్యోగం విడిచి సౌకర్యవంతమైన జీవిత ప్రమాణ స్థాయి లు వదిలి కమ్యూనిస్టు జీవితాన్ని ఆరంభించిన వ్యక్తి



విజయ్ శర్మ అన్నారు. భారత దేశంలో ప్రజా యుద్ధ పంథా ద్వా రా మాత్రమే ప్రజల మోలిక సమస్యలు పరిష్కారం జరుగుతాయని, డివి, టియన్ రూపొందించిన లైన్ ను ఏకీభవించి పార్టీలోకి వచ్చి 50 సంవత్సరాల కాలంలో 40 సంవత్సరాలు అజ్ఞాతంలో ఉండి, 10 సంవత్సరాలు ప్రజల మధ్య జీవనం సాగించిన గొప్ప విప్లవ త్యాగమూర్తి విజ య్ శర్మ అన్నారు. వారు పార్టీకి కొనసా గించిన విప్లవ అశేష కృషికి మద్దులపల్లి గ్రామ కమిటీ పక్షాన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ( ఓపిడిఆర్ )జిల్లా ప్రధాన కార్యదర్శి బాణాల లక్ష్ మణా చారి, గ్రామీణ పేదల సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్తి రామచంద్రయ్య, ప్రజాస్వా మ్య హక్కుల పరిరక్షణ సంస్థ (ఒపీడీర్) జిల్లా సహాయ కార్యదర్శి చిప్పలపల్లి వీరన్న, మద్దులపల్లి గ్రామ కమిటీ సభ్యులు గుగులోత్ రాంబాబు, పడిగ రమేష్, ఇమ్మడి గోపాల కృష్ణ, బండ్ల వెంక న్న, సుంకిరెడ్డి రామిరెడ్డి, దండా కోటేశ్వరరా వు, ధారావత్ అప్పయ్య, రెడబోతు శ్రీను పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ దాతృత్వం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

మనిషికి ఎన్నో ఆస్తులు, అంతస్తులు ఉండవచ్చు.... అపారమైన సంపద, అధికారం, కీర్తి ప్రతిష్టలు ఉండవచ్చు.... కానీ వీటన్నిటినీ మించి మనిషికి అత్యంత విలువైన ఆభరణం ఏదైనా ఉందంటే అది మంచి మనసు మాత్రమే.... మంచి మనసు అంటే కేవలం ఇతరులకు సహాయం చేయడమే కాదు.... అది ఒక వ్యక్తి ఆలోచనలు.... మాటలు.... చేతలలో కనిపించే ఒక ఉన్నతమైన లక్షణం... ఇదే కోవకు చెందిన వాడు.... ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్.... వివరాల ప్రకారం.... హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన కన్న ప్రతాప్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆర్థిక సహాయం అందించగా ఆదివారం దానిని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు ఇమ్మడి దయాకర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల అరవింద్ లు అందజేసీ బల్మూరి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. మృతుని కుటుంబ పరిస్థితిని అరవింద్ బల్మూరి వెంకట్ కు తెలియజేయగా ఆయన స్పందించి ఆర్థిక సహాయం పంపించారు. ఆ కుటుంబానికి అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు రంజిత్ రెడ్డి, సందీప్, కాట్రపల్లి గ్రామశాఖ అధ్యక్షులు శ్రీనివాస్, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బిక్షపతి, యువజన కాంగ్రెస్ నాయకులు విష్ణు, నాగరాజు, సురేందర్, అమర్, కాంగ్రెస్ నాయకులు ఓదేలు తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి భూమిపై దౌర్జన్యం

### పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుప్రతాపని గంగాధర్ గ్యాంగ్ రెచ్చిపోవడం..

### రైతు ఆవేదతహసీల్దార్

### పోలీస్ అధికారులు వెంటనే స్పందించాలని డిమాండ్

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 7 (ప్రభాత వార్త)

తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామానికి చెందిన రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి విజయ భూపాల్ తన వారసత్వ భూమిపై దౌర్జన్యం జరుగుతోందని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తన కుమారులు అమెరికా, ఆస్ట్రేలియా, ఉద్యోగాల్లో ఉండడం వల్ల ఎక్కువకాలం వారి వద్ద ఉంటున్నానని, ఈ లోపాన్ని ఆసరాగా చేసుకుని కొంతమంది భూమిని అక్రమంగా ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. ఫిర్యాదులో ప్రతాపని గంగాధర్, అతని తమ్ముడు సత్యనారాయణ, ఆక్రమణకు పాల్పడుతున్నారని, నాపై మా కౌలు రైతు జక్కుల లింగయ్య పై భూ వివాదం పై కోర్టులో దావా వేశారని తరువాత దానిని వారిష్టానుసారంగా రద్దు చేసుకున్నారు. అయినప్పటికీ తిరిగి అదే వ్యక్తులు భూమిపై కన్నేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 6న మధ్యాహ్న సమయంలో తన స్వాధీనంలో ఉన్న సర్వే నెంబర్ 186లోని 6 ఎకరాలు 20 గుంటల భూమిలో పులిపలుపుల సుధాకర్ తండ్రి సత్యం అక్రమంగా ట్రాక్టర్ తో చొరబడి దున్నేశాడని ఆయన ఫిర్యాదులో వివరించారు. ఇది న్యాయ విరుద్ధమని, చట్టాన్ని పక్కనబెట్టి తమ భూమిని దోచుకోవడానికి జరుగుతున్న ఈ దౌర్జన్యాలను గమనించి వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# ఇమామ్ కుటుంబాన్ని పరామర్శించిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

కామేపల్లి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

కామేపల్లి మండలం గోవింద్రాల బంజరలో ముస్లిం మైనార్టీ మండల నేత



సయ్యద్ ఇమామ్ కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఇమామ్ మాతృ మూర్తి ఇటీవల అకాల మరణం చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, గోవింద్రాల గ్రామ కాంగ్రెస్ కమిటీ నాయకులు, కార్యకర్త లు, స్థానికులు పాల్గొన్నారు.

# బీఈడీ విద్యార్థినిలకు మెనూ ప్రకారం ఆహారం అందించాలి

**-వారి విద్యకు భంగం కలగకుండా చర్యలు**

**-ఐటిడిప పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త : బీఈడీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలకు సమయానుకూలంగా మెనూ ప్రకారం ప్రతిరోజు పౌష్టికరమైన ఆహారం అందించి వారి విద్యకు భంగం కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని ఐటిడిప ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బిఈడి కళాశాల విద్యార్థినిలకు తెలిపారు. ఆదివారం భద్రాచలం పట్టణంలోని బీఈడీ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ



చేసి విద్యార్థినిలకు తయారు చేస్తున్న వంటకాలను, చికెన్, కూరగాయలు వండిన ఆహారాన్ని పరిశీలించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం విద్యార్థినిలకు భోజనం అందిస్తున్నది లేనిది మరియు కళాశాలలో నెలకొన్న సమస్యల గురించి విద్యార్థినులను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నడుస్తున్నందున విద్యార్థినిలకు వండిన ఆహారం వేడిగా ఉన్నప్పుడే వడ్డించాలని, విద్యార్థినిలకు వండిన భోజనం సరిగా లేకపోవడంతో మరియు మెనూ ప్రకారం ఆదివారం తప్పనిసరిగా చికెన్ ఉండవలసి ఉండగా చికెన్ సరఫరా లేటుగ అవడంతో చికెన్ సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్ను మందలించి, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న అన్ని ఇన్స్టిట్యూషన్లలో సమయానుకూలంగా నాణ్యతగా ఉండే చికెన్



సరఫరా చేయాలని, సంబంధిత కాంట్రాక్టర్లు చికెన్ సరఫరా నాణ్యతగా ఉన్నది లేనిది ఏటిడిఓ మానిటరింగ్ చేయాలని, అలాగే వంట చేసే సిబ్బంది వంట విషయంలో అశ్రద్ధ చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చినందున వెంటనే సిబ్బందిని మార్చివేసి, కొత్తవారిని నియమించాలని ఏటిడిఓకు సూచించారు. వర్షాకాలంలో డార్మెటరీ, డైనింగ్ హాల్ మరియు తరగతి గదులు, టాయిలెట్స్, బాత్రూమ్స్ ఉరుస్తున్నాయని విద్యార్థినిలు పిఓ దృష్టికి తీసుకురాగా సాధ్యమైనంత తొందరగా మరమ్మతులు చేయించాలని ఏఈ ట్రైబల్ వెల్ఫేర్ కు ఆదేశించారు. విద్యార్థినిలు మీ యొక్క విద్యకు భంగం కలగకుండా చదువుకోవాలని మీకు ఎటువంటి సౌకర్యాలు కావాలన్నా కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏటిడివో అశోక్ కుమార్, టిప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో ఎర్ర జెండాకు వన్నెతెచ్చిన నేత టివిఆర్ చంద్రం

**-కామ్రేడ్ టీ.వీ.ఆర్ చంద్రంకు సీపీయం ఘన నివాళి**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : ప్రజా ఉద్యమాలు నిర్వహించడం ద్వారా క్షేత్ర స్థాయిలో పార్టీని నిర్మించడమే కామ్రేడ్ టివిఆర్ చంద్రంకు మనమిచ్చే ఘన నివాళి అని సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బీ. నర్సా రెడ్డి పిలుపునిచ్చారు. అమర జీవి కామ్రేడ్ టివిఆర్ చంద్రం 19వ వర్ధంతి సందర్భంగా కామ్రేడ్ టివిఆర్ చంద్రం స్తూపం వద్ద పార్టీ పతాకాన్ని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సా రెడ్డి ఎగరవేయగా, చంద్రం చిత్రపటానికి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో నాయకులు మాట్లాడుతూ ... భద్రాచలం ఉమ్మడి డివిజన్



మార్క్సిస్టు పార్టీ నిర్మాణంలో టివిఆర్ చంద్రం క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు. కూనవరం కేంద్రంగా మొట్టమొదటి సిపిఎం శాఖ ఏర్పాటు చేసి ఆ శాఖకు కార్యదర్శిగా టివిఆర్ చంద్రం వ్యవహరించారని గుర్తు చేశారు. నాడు ఇందిరా గాంధీ ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించిన సమయంలో టివిఆర్ చంద్రం రహస్య జీవితం గడుపుతూ పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా పనిచేశారని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత స్థాయిలో ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని గుర్తు చేశారు. భద్రాచలం ఏజెన్సీలో ఎర్ర జెండాకు వన్నెతెచ్చిన నేత టివిఆర్ చంద్రం అని అన్నారు. గిరిజన, గిరిజనేతర పేదల సమస్యలపై, వ్యవసాయ కార్మికులు, రైతాంగం, సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించారని అన్నారు. కామ్రేడ్ టీవీ ఆర్ చంద్రం స్ఫూర్తితో ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో ప్రజా ఉద్యమాలు నిర్వహించడం ద్వారా పార్టీని బలోపేతం చేయడమే ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి.సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు నకిరికంటి నాగరాజు, సంద్ర భూపేంద్ర, పార్టీ సీనియర్ నాయకులు బిబిజి తిలక్, ఎంవీఎస్ నారాయణ, మురళీకృష్ణ, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపీ వివోఏ లకు ప్రభుత్వం ఇస్తామన్న రూ.20వేల వేతనం ఇవ్వాలి

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త : ఐకేపీ వివోఏలకు ప్రభుత్వం విస్తానన్న రూ.20వేల వేతనం ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలు వెంటనే విడుదల చేసి, అదనపు పని భారాలను తగ్గించాలని ఐకేపీ వీవోఏ జిల్లా అధ్యక్షురాలు జి.పద్మ, సీఐటీయూ టౌన్ నాయకుడు వై.వీ. రామారావు డిమాండ్ చేశారు. ఆదివారం ఐకేపీ వీవోఏ వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ ... గత రెండు దశాబ్దాలుగా గ్రామీణ స్థాయిలో మహిళా సంఘాలను బలోపేతం చేస్తున్న వీవోఏల పట్ల ప్రభుత్వం బాధ్యతరాహితంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ఇచ్చే అతి తక్కువ వేతనాన్ని మూడు నెలలుగా పెండింగ్ లో పెడితే వివోఏలు తమ కుటుంబాలను ఏ విధంగా పోషించుకోవాలని ప్రశ్నించారు. వేతనాలు సక్రమంగా ఇవ్వకుండా, జీవోలో లేని పనులు వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు సంఘాలు ఏర్పాటు చేయాలని ఒత్తిడి తెస్తున్నారని విమర్శించారు. వివిధ రకాల యాప్ లను తీసుకువస్తూ అదనపు పని భారాలతో వివోలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ట్యాబ్ నెట్ వంటి కనీస సౌకర్యాలు కల్పించకుండా సాంకేతిక పనులు ఏ విధంగా చేయాలని ప్రశ్నించారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు వివోఏలకు ఇచ్చే వేతనానికి ఏమైనా సంబంధం ఉందా అని ప్రశ్నించారు. వీవోఏ లకు ఇచ్చే 5,000 వేతనానికి, ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల అమలు, ఖర్చులకు కూడా సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వివోఎల కు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రమాద బీమా, ఆరోగ్య భీమా కల్పించలని ,అర్హులైన వారికి లకు సీసీలుగా పదోన్నతులు ఇవ్వాలని గ్రేడింగ్ పద్ధతిని రద్దు చేయాలని, లోకాస్ యాప్ ను ఉల్లాస్ యాప్ లను రద్దు చేయాలని, వివోఏల జీతాలు వారి ఖాతాల్లోనే వేయాలని, జాబ్ చాట్ పెట్టాలని డిమాండ్ చేశారు. ఐకెపి వీవోఏల భద్రాచలం టౌన్ మహాసభ అధ్యక్షులు చందలీల, కార్యదర్శి వెంకటలక్ష్మి, కోశాధికారి సితాలక్ష్మి, మొత్తం 9 మందితో కమిటీ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, శ్యామల, జానకి, దేవి, సల్మా, అనురాధ, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆల్‌పెన్షనర్స్ కార్యాలయం వద్ద ఉచిత నేత్రవైద్యశిభిరం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలంలోని పాత ఎల్ఐసి ఆఫీసు ఎదురుగా ఉన్న ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో నందు వరంగల్ శరత్ మ్యాక్సీవిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి వైద్యులచే ఉచిత పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆల్‌పెన్షనర్స్ నాయకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కేటరాక్టు ఉన్నటువంటి వారిని అదే రోజు వారి వాహనములలో వరంగల్‌కు తీసుకువెళ్లి ఆపరేషన్ చేసి తిరిగి మరల వారి వాహనంలో మన ఆల్ పెన్షనర్స్ కార్యాలయం వద్ద దించుతారని, శిబిరమునకు వచ్చునప్పుడు తప్పనిసరిగా హెల్త్ కార్డు తీసుకుని రావాలని, రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పోలీసు డిపార్ట్మెంట్, హెల్త్ కార్డు కలిగిన జర్నలిస్టులు అందరూ అర్హులేనని, తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి కూడా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారని తెలియజేశారు. ఈ శిబిరములో కలిగిన రోగులను వారి సొంత వాహనములలో వరంగల్ తీసుకువెళ్లి ఉచిత వసతి సౌకర్యము కల్పించి ఉచిత భోజనం, ఉచితంగా మందులు ఇచ్చి తిరిగి తీసుకొని వచ్చి మన ఆల్ పెన్షనర్స్ కార్యాలయం వద్ద దింపుతారని, మీరు వచ్చినపుడు తప్పనిసరిగా హెల్త్ కార్డు తీసుకురాగలరని, ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కెఎస్ఎల్‌వి ప్రసాద్, కోశాధికారి డి.కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బయ్య చౌదరి, పంపన, ఎస్.రాజబాబు, టి.శివప్రసాద్. జి. మురళీకృష్ణ. వి.రాంబాబు, సూరి శెట్టి కృష్ణ, నాళం సత్యనారాయణ. టి.శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.




# గిడుగు జాతీయ పురస్కార గ్రహీతకు సన్మానం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్ శంకరం వేదిక సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో 2025 గిడుగు రామ్మూర్తి జాతీయ పురస్కారం గిరిజన మహిళా సేవా విభాగంలో భద్రాచలం ఏజెన్సీలోని దుమ్ముగూడెం మండలం మంగువాయిబాడువా గ్రామానికి చెందిన తుర్రం జ్యోతి అనే ఉపాధ్యాయురాలికి జాతీయ పురస్కారాన్ని ఆ ఫౌండేషన్ అందించింది. ఈ సందర్భంగా తుర్రం జ్యోతిని మంగువాయిబాడువా గ్రామంలో ఆదివారం కుటుంబసభ్యులతో వారి బంధువులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఏజెన్సీలో విరివిగా దొరికే ఇప్పపువ్వుతో లడ్డూ తయారీలో పలువురు మహిళలకు స్వయం ఉపాధి కల్పించేలా తుర్రం జ్యోతి కృషి చేసింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ... ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీ కుటుంబంలో జన్మించి గిడుగు రామ్మూర్తి జాతీయ పురస్కారం అందుకోవడం చాలా అభినందనీయమని అన్నారు. జాతీయ స్థాయిలో మంగువాయిబాడువా గ్రామానికి పేరుప్రతిష్టలు తీసుకువచ్చిన తుర్రం జ్యోతికి వచ్చిన ఈ పురస్కారం పట్ల అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తుర్రం లక్ష్మణ్‌రావు, తుర్రం సుబ్బారావు, తుర్రం సూర్యకాంతం, శ్యామల, సావిత్రి, కొమరం చిట్టిబాబు, తుర్రం ప్రేమ్‌కుమార్, పలువురు తుర్రం జ్యోతి కుటుంబసభ్యులు, బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిదర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరుకావాలి



**-ఐటిడిప పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త : సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

# ఈఈ ట్రైబల్ వెల్ఫేర్‌గా బాధ్యతలు చేపట్టిన సిహెచ్ సత్యానందం



భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలోని ఇంజనీరింగ్ విభాగములో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్‌గా సిహెచ్ సత్యానందం బాధ్యతలు స్వీకరించారు. గత మే నెలలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్‌గా చంద్రశేఖర్ ఉద్యోగ విరమణ చేసినందున పూర్తి అదనపు బాధ్యతలు ఈఈ ట్రైబల్ వెల్ఫేర్‌గా డిఈ హరీష్ విధులు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం నల్గొండ ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయంలో డీఈగా పనిచేస్తున్న ఆయనను పదోన్నతిపై భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలోని ఇంజనీరింగ్ విభాగంనకు బదిలీ చేసినందున డి ఈ హరీష్ నుండి ఆయన బాధ్యతలు స్వీకరించారు.

# మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామం వద్ద ఉన్న త్రాగునీటి శుద్ధి కేంద్రంలో పనిచేస్తున్న కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలు తక్షణమే అందించాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ ప్రజాపంద డివిజన్ నాయకుడు సాయన్న అధికారులను డిమాండ్ చేశారు. గత మూడు నెలలుగా మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని దిక్కుతోచని పరిస్థితుల్లో సమ్మె బాట పట్టారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ కార్మికులు చేస్తున్న సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు.

# ఉద్యమ నేతకు సీఐటీయూ జిల్లా కమిటీ అశ్రు నివాళి

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 7 – ప్రభాతవార్త:**



ఉపాధ్యాయ ఉద్యమ నేత జియావుద్దీన్ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాకార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మాచారిలు మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అడవితల్లి బిడ్డలకు అత్యంత నాణ్యమయిన మెనూ అందించి, ఐటీడీఏ ఉమ్మడి జిల్లా పరిధిలో ఆదివాసి పిల్లలకు మంచి చదువును అందించడంలో టీచరుగా, ఆశ్రమ స్కూల్ హెడ్మాస్టర్ గా, వార్డెన్ గా అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు,చింతూరు మండలం గూడూరు మొదలుకొని, వీఆర్ పురం మండలం సోములగూడెం, భద్రాచలం మండలం కొత్తూరు నారాయణపురం వరకూ ఏజెన్సీ ప్రాంతంలో సుదీర్ఘకాలం పనిచేశారు పని చేసారు. పార్టీకి ఆడిటర్గా భద్రాచలం డివిజన్ కమిటీ సభ్యులుగా, ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులుగా విశేష సేవలు అందించారు. ఏజెన్సీ విద్యార్థులకు అత్యంత ఆత్మీయుడు. ఆయన రిటైర్ అయ్యి స్వగ్రామం సుబ్లేడుకు వచ్చి ఉన్నారు. తిరుమలాయపాలెం పార్టీ మండల కార్యదర్శిగా, డివిజన్ పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులుగా కూడా పని చేశారు. ఉద్యోగం నుండి రిటైర్ అయిన తర్వాత కూడా సుబ్లేడు గ్రామానికి వచ్చేసి అక్కడి నుండి మండలానికి డివిజన్ కు సేవలు అందించారు. ముక్కు సూటి మనిషి. నిజాయితీకి నిలువుటద్దం. తన బాధ్యతగా రెండు రోజుల క్రితం వరకు సోషల్ మీడియాలో కూడా ఇంటి వద్దనే ఉంటూ తన వంతు బాధ్యత నిర్వహించారు.. కామ్రేడ్ జియాయుద్దీన్ సార్ కు విప్లవ జోహార్లు అర్పించారు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని ప్రకటించారు, నివాళి అర్పించిన వారిలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్, ఎస్ ఎం నబి,డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కాలంగి హరిక్రిష్ణ,కెవిపిఎస్ జిల్లా నాయకులు నందిపాటి రమేష్ లు ఉన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు...

**- రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో టీచర్స్ డే**

**- రోటరీ జిల్లా గవర్నర్ ఎస్. వి. రామ్ ప్రసాద్**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 7 – ప్రభాతవార్త:**



ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని, సమాజం సరియైన దారిలో ఉండాలంటే ఉపాధ్యాయులే బాధ్యత తీసుకోవాలని రోటరీ జిల్లా గవర్నర్ ఎస్. వి. రామ్ ప్రసాద్ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని "ఇండియన్ మెడికల్ అసోసియేషన్" హాల్ లో జరిగిన "నేషన్ బిల్డర్ అవార్డు" ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రోటరీ ముఖ్యంగా శాంతి సందేశాన్ని ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చేయడమే కాక, ప్రపంచవ్యాప్తంగా పోలియో నిర్మూలనకి కృషి చేస్తుందని అన్నారు. రోటరీ కార్యక్రమాల్లో భాగంగా విద్య, పర్యావరణ పరిరక్షణ, మాతా శిశు ఆరోగ్య పరిరక్షణ, మహిళా సాధికారత, సమాజ అభివృద్ధి వంటి రంగాలలో పనిచేస్తూ దాదాపు 220 దేశాలలో విస్తరించి ఉన్న అతిపెద్ద సేవా సంస్థ అని, ఇటువంటి సంస్థ నుండి నేషన్ బిల్డర్ అవార్డు పొందటం ఉపాధ్యాయులకు ఎంతో గర్వకారణం అని సూచించారు. ఈ అవార్డును స్ఫూర్తిగా తీసుకొని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరింత ఉత్సాహంతో సమాజ నిర్మాణంలో భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హాజరైన మరో అతిథి పూర్వ జిల్లా గవర్నర్ జె. అబ్రహం మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం 36 సంవత్సరాల చరిత్ర కలిగిన క్లబ్ అని రాష్ట్రంలోనే మొట్టమొదటి లింబ్ సెంటర్ ను ఏర్పాటు చేసిన క్లబ్ అని ఈ క్లబ్ ద్వారా ఎన్నో వేల సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని డిగ్రీ కళాశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల నుండి అత్యుత్తమ సేవలందించిన 15 మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను సత్కరించారు. ఇదే కార్యక్రమంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన నలుగురు వ్యక్తులకు కూడా ఒకేషనల్ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు జక్కుల రవికుమార్ , ప్రధాన కార్యదర్శి ఎస్. చలపతిరావు, రోటరీ వోకేషనల్ డైరెక్టర్ పి. సుజాత, క్లబ్ ట్రైనర్ ఉండేటి ఆనందకుమార్, సీనియర్ రోటరీ సభ్యులు అంకం పాపయ్య, రోటరీ సభ్యులు నాగరాజశేఖర్, ప్రసన్నకుమార్, పి. వెంకట్రామయ్య, పాతూరి. దుర్గారాణి, పోసాని. అరుణ, సిరిమళ్ళ. సత్యనారాయణ, పగడాల. సుధారాణి, అవార్డు గ్రహీతలైన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, వారి బంధుమిత్రులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ ఖాజీ తొలగింపు...

**- ఏఎస్‌జే జిల్లా చైర్మెన్ రజాక్ వెల్లడి**

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 7 – ప్రభాతవార్త:**



కొత్తగూడెంప్రభుత్వ ఖాజీగా విధులు నిర్వహిస్తున్న రషీద్ ఖాన్‌ను తెలంగాణ రాష్ట్ర మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఉన్నతాధికారి తొలగించినట్టు అహలే సున్నత్వల్ జమాత్ (ఏఎస్‌జే) జిల్లా చైర్మెన్ ఎంఏ రజాక్ తెలిపారు. ఆదివారం బస్టాండ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.... కొత్తగూడెంకు చెందిన ప్రభుత్వ ఖాజీ రషీద్ ఖాన్ అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఏ ఎస్ జే సభ్యులు రాష్ట్ర మైనారిటీ వెల్ఫేర్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారని , ఈ అంశం పై విచారణ జరిపి రషీద్ ఖాన్ ప్రవర్తన , ఇతరత్ర వ్యవహారాలు నిబంధనలకు విరుద్ధంగా ఉండటం తో అవి నిజమేనని తేల్చి గత నెల 22న తొలగించినట్టు చైర్మెన్ తెలిపారు.ఇక నుండి అతను ముస్లిం సమాజంలో శుభకార్యాలు చేయుటకు గానీ, ఇమాంగా, ఖాజీగా , కుటుంబ వివాదలుపరిస్కరించుటకు గానీ అర్హుడు కాదని వివరించారు. ప్రభుత్వం కొత్త ఖాజీ నీ నియమించే వరకు శుభకార్యాలకు, ఇతర కార్యకలాపాలకు పాల్వంచ ఖాజీ నీ సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏ ఎస్ జే సభ్యులు గౌస్ మొయినుద్దీన్, ఎస్ కే.కరీం ఖాద్రి, షమీము, అలీముద్దీన్, ఇమాముద్దీన్, హుస్సేన్, ముస్లిం మత పెద్దలు రఫీ, దావూద్, నిస్సార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి లేదు...

**కొత్తగూడెం, సెప్టెంబర్ 7 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యధిక వర్షాలు పడే అవకాశం ఉన్నందున కొత్తగూడెం డివిజన్ భూ సమస్యలకు సంబంధించి కొత్తగూడెం ఆర్డిఓ ఆఫీస్ లో, భద్రాచలం డివిజన్ భూ సమస్యలు భద్రాచలం సబ్ కలెక్టర్ ఆఫీసులో ప్రజలు తమ దరఖాస్తులు అందజేయాలని, వేరే ఇతర సమస్యలపై దరఖాస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఇన్ వర్డ్ సెక్షన్లో అందజేసి రసీదు పొందువచ్చని, వారు సంబంధిత అధికారులకు పంపిస్తారని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో ప్రజావాణి ఉండదని అని తెలిపారు.

# ప్రజాసమస్యలను గుర్తించి పరిష్కరంకోసం కృషి చేయాలి

**- నేడు జరిగే కలెక్టర్ కార్యాలయం ధర్నాకు తరలిరావాలి**

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 7 – ప్రభాతవార్త:**



గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కమ్యూనిస్టు కార్యకర్తలు కృషి చేయాలని, అవసరమైతే ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో ఆదివారం జరిగిన సిపిఐ లక్ష్మీదేవిపల్లి మండల సమితి సమావేశానికి అయన ముఖ్య అతిథిగా హరి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంకోసం స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు నిరంతరం కృషి చేస్తున్నారని, మండలంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించడం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, పోడు భూముల సమస్య, ఫారెస్టు అధికారుల దాడులు తదితర డిమాండ్ల పరిష్కారంకోసం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం జరగనున్న కలెక్టర్ కార్యాలయం ముట్టడికి పార్టీలకతీతంగా జిల్లా నలుమూలల నుంచి వ్యవసాయ కార్మికులు, పార్టీ, ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. 9న కొత్తగూడెం క్లబ్బులో సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంస్మరణ సభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. సమావేశంలో మండల నాయకులు దీటి లక్ష్మి పతి, కె రత్నకుమారి, మామిడాల ధనలక్ష్మి, నూనావత్ గోవిందు, కంటెం శ్రీనివాసరావు, శాపావత్ రవి, కళ్లెం పూర్ణచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలికి అరుదైన గౌరవం

**రుద్రంపూర్, సెప్టెంబర్ 7 – ప్రభాతవార్త:**



ఉపాధ్యాయ వృత్తిలో ఉండి విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన చేసేందుకు అకంటిత దీక్షతో స్వార్థం ఎరుగని ఎన్నో సేవలను అందిస్తూ విద్యార్థులకు మంచి భవిష్యత్తుకు పునాదులు వేసిన, తను ఎంతో, కష్టపడి, ఒకే స్కూల్లో కొన్ని సంవత్సరాలుగా కష్టపడి పని చేస్తూ విద్యార్థులకు దగ్గరై వారి ప్రేమను అందుకుంటూ ఉత్తమ ఉపాధ్యారాలుగా, గౌరవం అందుకుంది.

## బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో టీచర్స్ డే

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 7 - ప్రభాతవార్త:





ప్రజాపితా బ్రహ్మకుమారీ బ్రహ్మ కుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం పాల్వంచ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉపాధ్యాయ దినోత్సవం చాలా ఘనంగా, అంగరంగ వైభవంగా జరిగింది. బాల్యం నుండి ప్రతి ఒక్కరూ గురువునుండే అన్ని విద్యలను నేర్చుకుంటారు. ఒక గురువు మాత్రమే ఇంజనీర్ ని, డాక్టర్ ని ,లాయర్ ని, సైంటిస్ట్ ని ఇలా అన్ని వృత్తుల వారిని తయారు చేయగలుగుతారు. కావున గురువు విశిష్టత చాలా ఉన్నతమైనటువంటిది. గురువు అంటే కేవలం పాఠాలు చెప్పేవారు మాత్రమే కాదు వారు మనకి జీవన మార్గాన్ని చూపించే దీప స్తంభాలు. గురువు విద్యార్థులకి ప్రేమతో పాఠాలు నేర్పిస్తూ సత్రువర్తనను కూడా బోధిం చాలని ఈ సందర్భంగా బ్రహ్మకుమారి శ్రీలత తెలియజేశారు. బ్రహ్మకుమారీలు స్థానిక పాల్వంచ శాఖలో ఉపాధ్యాయ దినోత్స వానికి ప్రైవేట్ పాఠశాలలలోనీ ప్రిన్సిపల్స్ ని ,కరెస్పాండెంట్స్ ని, టీచర్స్ అందరిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో 18 పాఠశాలల నుండి ప్రిన్సిపల్స్ మరియు అనేకమంది టీచర్స్ విచ్చేశారు. బ్రహ్మకుమారి శ్రీలత గారు సుమారుగా 70 మందిని శాలువాతో సత్కరించి ఈశ్వరియ కానుకను కూడా అందించారు. అందరికీ ప్రత్యేకంగా అభినందనలు కూడా తెలియజేశారు.

# పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 7 - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. పౌర్ణమి సందర్భగా చండీ హోమం నిర్వహించారు. చంద్ర గ్రహణం సంద్భంగా దేవాలయం మహానివేదన అనంతరం దేవాలయం మువివేయడం జరిగినది. సోమవారం ఉదయం 9 గంటలకు భక్తులకు పునర్దర్శనం జరుగును. దసరా ఉత్సవముల సందర్భంగా ధర్మకర్తల సమావేశం జరపబడినది. ఈ సమావేశములో కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, దేవస్థాన ధర్మకర్తలమండలి సభ్యులు బాలినేని నాగేశ్వరరావు, ఛైర్మన్ సందుపట్ల రమ్య, చెవుగాని పాపారావు, పెండ్లి రామిరెడ్డి, భూక్యా గిరిప్రసాద్, అడుసుమిల్లి సాయిబాబు, చెరుకూరి శేఖర్ బాబులు భక్తులకు అవసర ఏర్పాట్లు అనగా క్యూలైన్స్, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను పర్యవేక్షించినారు.







## అన్నదానం ఎంతో పవిత్రమైనది వినాయకునికి ఎంతో ఇష్టమైనది...

**- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 7 - ప్రభాతవార్త:



అన్నదానం ఎంతో పవిత్రమైనదని, ఆదిదేవుడు వినాయకునికి ఎంతో ఇష్టమైనదని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గణపతి నవరాత్రి మహోత్సవాలలో భాగంగా గణేష్ నిమర్జనం అనంతరం పాల్వంచ పట్టణ పరిధిలోని రాహుల్ గాంధీ నగర్ లో అన్నసంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరు ఎదో విధంగా ప్రక్క మనిషికి సాయం చేయాలనీ అన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కొత్వాల ను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో ఉత్సవాల నిర్వాహకులు పొందూరి నర్సింహారావు, కర్నాటి వేణు, కట్టా రాంబాబు, పొందూరి వెంకట్, రఘుపతి రాజు, పల్నాటి సాయిబాబు, బూచి శ్రీనివాసరావు, మన్నెం వెంకన్న, గజ్జి శ్రీను, కొల్లి బాలకృష్ణ రెడ్డి, బొల్లం మధుసూదన్ రావు, పోతనసెట్టి వీరబ్రహ్మ, కాపా రమేష్, పాల్వంచ సొసైటీ డైరెక్టర్ ఎర్రంశెట్టి మధు, లక్ష్మణ్, కొప్పరపు రాము, తిరుమల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పీటర్, ప్రమీల దంపతులు క్రైస్తవ కుటుంబాలకు ఆదర్శం

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**- ప్రమీల అంతిమ యాత్రలో పాల్గొని నివాళులర్పించిన సాబీర్**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 7 - ప్రభాతవార్త:





సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు , ప్రజల మధ్య సోదరభావాన్ని నింపేందుకు యేసుక్రీస్తు బోధనలను ప్రచారం చేస్తూ తమవంతు కృషిని కొనసాగించిన దివంగతులు కోరి జాన్ ఫీటర్, జయ ప్రమీలాలు క్రైస్తవ కుటుంబాలకు ఆదర్శమని, నేటితరం వారి అడుగుజాడల్లో నడవాల్సి న అవసరం ఎంతైనా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. రామవరం ఏరియా వన్నందాస్ గడ్డకు చెందిన చర్చి కమిటీ మాజీ నాయకుడు, జాన్ పీటర్ సతీమణి, చర్చి స్త్రీలమైత్రం సంఘం నాయకురాలు జయ ప్రమీల (60) ఆదివారం అనారోగ్యంతో మృతిచెందింది. మృతదేహాన్ని సందర్శించిన అయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన అంతమయాత్రలో ఖికాఫిన్ఖిను మోసి వారి కుటుంబంతో ఉన్న సాన్నిహిత్యాన్ని చాటారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ కమ్యూనిస్టుని ఫీటర్ కుటుంబం ఆదరించేవారని, ప్రజా ఉద్యమాలను ప్రోత్స హించేవారన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, గుత్తుల శ్రీనివాస్, ఎస్ వి రామారావు, తొగరు నరేంద్ర కుమార్, ఆది మల్లయ్య, కదారి మల్లేష్ తదితరులు వున్నారు.




## ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల ప్రిన్సిపల్కు నేషనల్ బిల్డర్ అవార్డు

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 7 - ప్రభాతవార్త:




కొత్తగూడెం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రకటించిన నేషనల్ బిల్డర్ అవార్డుకు పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పోలారపు పద్మను ఎంపిక చేశారు. ఆదివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ.యమ్.ఎ.) హాలులో ఘనంగా జరిగిన టీచర్స్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్.వి.రామ్ ప్రసాద్ చేతుల మీదుగా ఆమె ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. ప్రొఫెసర్ పోలారపు పద్మ విద్యా, బోధనా రంగాల్లో చేసిన విశేష కృషికి గుర్తింపుగా రోటరీ క్లబ్ ఈ అవార్డును అందించింది. ఆమె విద్యారంగంలో 25 సంవత్సరాల అనుభవం కలిగిన గొప్ప విద్యావేత్త. ఆమె కృషిని అభినందిస్తూ, ఆమె చేసిన కృషిని ప్రస్తావించారు. ఆమె సాధించిన విజయాలు.. బీఎస్సీ డిగ్రీలో కాకతీయ యూనివర్సిటీలో 2వ ర్యాంకు, ఎమ్మెస్సీ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతిలో బంగారు పతకం అందుకున్నారు, ఎంఫిల్ మధురై కామరాజ్ యూనివర్సిటీలో పూర్తి చేశారు,ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరులో పీహెచ్డీ పూర్తి చేశారు. అదేవిధంగా అంతర్జాతీయ మరియు జాతీయ జర్నల్స్ లో మొత్తం 22 పరిశోధనా పత్రాలను ప్రచురించారు. అంతర్జాతీయ, జాతీయ సెమినార్లలో గణితంపై 13 పరిశోధనా పత్రాలను సమర్పించారు. మొత్తం 6 వర్క్షాప్లలో పాల్గొన్నారు. లైన్స్ క్లబ్ వారి నుండి ఖిఉత్తమ ఉపాధ్యాయ అవార్డుఖిను అందుకున్నారు. భద్రాచలంలోని రామానుజం సొసైటీ నుండి ఖిరామానుజం అవార్డుఖిను పొందారు, ఆమె ఇంకా అనేక ప్రతిష్టాత్మక అవార్డులను కూడా సాధించారు. ప్రొఫెసర్ పద్మ బోధనా వృత్తికి ఆమె చేసిన సేవలు, పరిశోధనా రంగంలో ఆమె సాధించిన విజయాలకు గుర్తింపుగా రోటరీ క్లబ్ కమిటీ ఆమెను ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు శ్రీ దేవసాని రమేష్, డాక్టర్ కామేశ్వరరావు, పొట్లపువ్వు శ్రీనివాసరావు, కోటగిరి రాంబాబు, పారెల్లి శ్రీనివాస్ మరియు ఇతర టీచింగ్, నాన్టీచింగ్ సిబ్బంది పాల్గొని ఆమెకు అభినందనలు తెలియజేశారు.

## తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకురాలికి చేయూత

**- రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా సాయం**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 7 - ప్రభాతవార్త:



బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గత నెలలో తెలంగాణ విద్యార్థి, ఉద్యమ నాయకురాలు జాడి మంజుల అనారోగ్య పరిస్థితి తెలుసుకొని ఇంటికి వచ్చి పరామర్శించిన విషయం అందరికి తెలిసిందే. అయితే అనారోగ్య పరిస్థితికి మాట ఇచ్చిన ప్రకారం మంజులకు నెలకు మందులు పది వేల రూపాయలు ఖర్చు అవుతున్నాయని తెలుసుకొని పార్టీ కార్యాలయంలో మంజుల భర్త జంపన్న( జర్నలిస్ట్)కు రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా చెక్ అందజేశారు. మా పినపాక నియోజకవర్గం ఆడబిడ్డ కాబట్టి తప్పకుండా మా తరఫున, పార్టీ తరఫున సహకారం ఉంటుందని గుర్తు చేశారు. ఉద్యమ నాయకురాలు మంజులకి పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు మానవతా దృక్పథంతో అండగా ఉండాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యాలయం సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు కర్నే మురళి, ఐజేయు జిల్లా అధ్యక్షులు ఈమంది ఉదయ్ కుమార్, ఆర్గనైజర్ కార్యదర్శి ఏర్పుల సుధాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుడు తూము ప్రకాశరావు

- ఆయన ఆశయాలను కొనసాగిస్తాం
- విజయవంతంగా బత్తినేని వైద్యక్యాంపులు
- 60వ క్యాంపులో ట్రస్ట్ చైర్మన్ బత్తినేని నాగప్రసాదరావు, బత్తినేని రాకేష్‌లు

బోనకల్, ప్రభాతవార్త :



పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రాణాన్ని సైతం త్యాగం చేసి నమహానీయుడు తూము ప్రకాశరావు అని బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బత్తినేని నాగప్రసాదరావు, ప్రముఖ ఎన్ఆర్ఐ బత్తినేని రాకేష్ లు కొనియాడారు. మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ప్రతి నెల మొదటి ఆదివారం అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో 60 బీపీ, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపు ఆదివారం విజయవంతంగా ముగిసింది. ముందుగా ఐదేళ్ల 60వ క్యాంపు ను పురస్కరించుకొని అఖిల పక్ష నాయకులతో సిపిఐ మండల కార్యదర్శి యంగల అనందరావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ 60వ క్యాంపుకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన బత్తినేని నాగప్రసాదరావు, బత్తినేని రాకేష్ లు మాట్లాడుతూ పేదలకు, దళితులకు ఆస్తి దక్కాలన్న ఉద్దేశ్యంతో రాయన్న పేట, కలకోట గ్రామాలలో భూమి, ఇళ్లు, ఇళ్ల స్థలాలు పంచిపెట్టిన ఘనత కమ్యూనిస్టు అయిన ప్రకాశరావుకే దక్కిందన్నారు. ప్రజల కోసం పాటుపడే వారిని ప్రజలు ఎన్నటి మరిచిపోరని అందుకు ప్రకాశరావు జీవితమే నిదర్శమని అన్నారు. తూము ప్రకాశరావు ఈ ప్రాంత ప్రజల అభ్యున్నతి కోసం పోరాడి తన సర్వస్వాన్ని త్యాగం చేశారని, అందుకే ఇప్పటికీ ఆయన పేరు మీద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. క్యాంపులకు ఆర్థిక సహకారం అందిస్తున్నది తామేనప్పటికీ, నిర్విరామంగా క్యాంపును నడిపించే క్యాంపు నిర్వాహణ కమిటీని ఈ సందర్భంగా వారు అభినందించారు. అఖిల పక్ష నాయకులు క్యాంపును ఉద్దేశించి మాట్లాడుతూ మండల ప్రజలు సుదూర ప్రాంతాలకు బిపి, షుగర్, కంటి సంబంధిత ఇబ్బందులకు వెళ్లకుండా ప్రతినెల



నిపుణులైన వైద్యులతో వైద్యసేవలందిస్తున్న బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ ను అభినందించారు. సొంత ఊర్లకి సదృద్దేశ్యంతో విద్య, వైద్య, మౌళిక వసతులు కల్పిస్తూ అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న బత్తినేని నాగప్రసాదరావుకు, వారి కుమారులు ప్రముఖ ఎన్ ఆర్ ఐ లు బత్తినేని ప్రకాశ్, బత్తినేని రాకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ క్యాంపులో వైద్యులు టి పవన్ కుమార్ 100 మంది పేషంట్లకు వైద్యస్నేవదించగా, ఆర్ఎంపి డబ్ల్యూటీఏటి ఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, క్యాంపు సహాయకులు ఆకెన పవన్, యంగల గిరిలు క్యాంపును నిర్వహించారు.



అనంతరం పేషంట్ల కు ముఖ్య అతిథులుగా విచ్చేసిన బత్తినేని నాగప్రసాదరావు, బత్తినేని రాకేష్, తూము రోషన్ కుమార్ ల చేతుల మీదుగా మందులు పంపిణీ చేశారు. క్యాంపు ఐదేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయా రాజకీయ పార్టీల నాయకులు, క్యాంపు వైద్యులు, క్యాంపు నిర్వహణ కమిటీ సభ్యులు బత్తినేని నాగప్రసాదరావు, బత్తినేని రాకేష్ లకు పూలమాలలు చేసి, శాలువాలను కప్పి ఘన సన్మానం చేశారు. వీరితో పాటు ప్రముఖ బిపి, షుగర్, జనరల్ వైద్యులు టి పవన్ కుమార్, క్యాంపు నిర్వాహకులు బొమ్మినేని కొండలరావు, ఆకెన పవన్, యంగల గిరిలను శాలువాలతో చిరుసన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, మధిర ఆత్మకమిటీ చైర్మన్ కర్నాటి రాంకోటేశ్వరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు బి.ఆర్ఎస్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లి కార్జునరావు, కాంగ్రెస్ మండల నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరావు, టిడిపి మండల నాయకులు నందమూరి సత్యనారాయణ, ఆయా పార్టీల నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, పారా ప్రసాద్, మైనేని రవికుమార్, మాజీ మండల కో అప్షన్ సభ్యులు షేక్ హాసన్, సిపిఐ నాయకులు ఏలూరి పూర్ణ చంద్ర రావు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా దొరక్క రైతన్న గోస

- నానో యూరియాపై అవగాహన కల్పించడంలో వ్యవసాయ అధికారుల విఫలం
- ఒక్క బస్తా యూరియా కోసం ఉదయం నుంచి బారులు తీరిన రైతులు

ముదిగొండ, ప్రభాతవార్త సెప్టెంబర్ 7 :





బాణాపురం సొసైటీలో యూరియా కోసం ఆదివారం రైతులు ఉదయం నుండి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పది ఎకరాల భూమి ఉన్న రైతుకి కేవలం ఒక్క యూరియా కట్ట ఇస్తే 10 ఎకరాలకు ఒక్క యూరియా కట్టను ఎలా ఉపయోగించుకోవాలి అని ముదిగొండ వ్యవసాయ అధికారిని రైతులు ప్రశ్నించారు. 220 బస్తాల యూరియాను బాణాపురం, గంధసిరి గ్రామాల రైతులకు పంపిణీ చేసే క్రమంలో గందరగోళం నెలకొంది. వ్యవసాయ అధికారుల సమాచారం మేరకు రైతుల రక్షణ కొరకై 7 మంది కానిస్టేబుల్స్, ఇద్దరు ఎస్ఐల సమక్షంలో యూరియా పంపిణీ జరిగింది. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ఏడీఏ విజయ్ చంద్ర సంఘటనా స్థలానికి చేరుకొని రైతులకు సర్దిచెప్పే ప్రయత్నం చేసినా, అది విఫలమైంది. యూరియా ఉన్నది 220 బస్తాలు రెండు గ్రామాల రైతులు 800 మంది ఉన్నారు. ఇవి ఎలా ఇద్దామని రెండు గ్రామాల రైతులకు సమాచారం ఇచ్చారని రైతులు వ్యవసాయ అధికారులను నిలదీశారు. ఇదిలా ఉండగా నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పించడంలో వ్యవసాయ శాఖ పూర్తిగా విఫలమైందని రైతులు మండిపడుతున్నారు. వాట్సాప్ గ్రూపుల్లో సమాచారం పంపడం మినహా, గ్రామాల ఫీల్డుల్లో క్షేత్రస్థాయిలో దాని వాడుకను చూపడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.“అసలు రైతు వాట్సాప్‌లో కాదు, పొలంలోనే నానో యూరియా పనితనాన్ని చూస్తారు” అనే సంగతి మరిచారు. మొక్కుబడిగా రెండు మూడు గ్రామాలలో రైతులకి అవగాహన కల్పించినట్లు వాట్సాప్ గ్రూపులో పెట్టి చేతులు చేతులు దులుపుకుంటున్నట్టుగా ప్రధానంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి నానో ఏరియా పై క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించి యూరియా వచ్చినప్పుడు రైతులకు టోకెన్లు ఇచ్చి రైతులకు ఇబ్బంది కలిగించే విధంగా కాకుండా యూరియా పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారు.






# అంధకారంలో రోడ్డుపైనే రాత్రి సమయంలో భోజనం చేస్తున్న విద్యార్థులు

- ఎంజెపిఎస్ బాయ్స్ హాస్టల్ విద్యార్థుల దీన స్థితి
- జిల్లా అధికారుల పర్యవేక్షణ లోపమే దీనికి కారణం

బోనకల్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఎం జె పి ఎస్ ప్రభుత్వ పాఠశాల హాస్టల్లో విద్యార్థులకు భోజనం పెట్టేందుకు డైనింగ్ హాల్ ఉంది. కానీ శనివారం రాత్రి హాస్టల్ మధ్యలో ఉన్న రోడ్డుపై చాలిచాలని వెలుతురులో హాస్టల్ వార్డెన్ విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న దుస్థి. విద్యార్థులు సంచరించే పరిసర ప్రాంతాల్లో అరకొర వీధి దీపాలు ఉన్నాయి . జిల్లా అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే ఈ హక్కుల దృష్టికి కాదు అయిందని స్థానికులు విమర్శిస్తున్నారు కనీస సౌకర్యాలు లేక దిన దినగండంగా విద్యార్థుల పరిస్థితి ఉంది. ఎం జె పి ఎస్ ప్రభుత్వ పాఠశాల ఎదురుగా రైల్వే స్టేషన్,ట్రాక్ దగ్గర ఉందని, గతంలో కూడా ఒక విద్యార్థి రైల్వే ట్రాక్ మీదకి వెళ్ళి రైల్వే కరెంట్ హెవీ లైన్ 10000 తీగలు తగిలి ప్రాణాలు కోల్పోయాడు విద్యార్థుల సంరక్షణను గాలికొదిలేసి ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తున్న పాఠశాల అధికారులు వ్యవహరిస్తున్నారని, కొరవడిన ఉన్నతాధికారుల వివేక్షణ లేకుండా పోయింది ఎం జి పి ఎస్ ప్రభుత్వ పాఠశాల ను పర్యవేక్షణ చేయాలని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు మౌలిక వసతులను,సౌకర్యాలను కల్పించాలనివిద్యార్థుల తల్లిదండ్రులు. మండల ప్రజలు జిల్లా అధికారులను కోరుతున్నారు.

# బాల్ బ్యాడ్మింటన్ జిల్లా స్థాయి క్రీడ ఎంపికలు

బోనకల్, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రాంగణం నందు ఆదివారం బాల్ బ్యాడ్మింటన్ జూనియర్, సబ్ జూనియర్ జిల్లాస్థాయి క్రీడా ఎంపికలను నిర్వహించారు. సుమారు 80 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాల బాలికల జట్టుకు కోచ్ అమరేసి లింగయ్య తో పాటు, స్థానిక క్రీడాకారులు క్రీడా ఎంపికలను పర్యవేక్షించి క్రీడా జట్లను ప్రకటించారు . టీం అబ్జర్వర్లుగా బి గోపి, బి ఉపేంద్ర, కోచ్ లింగయ్య పర్యవేక్షించారు. ఈ క్రీడల్లో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 14,15 తేదీలలో జనగామ జిల్లా కునూరు నందు జరిగే 44వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ పోటీలలో పాల్గొంటారు. ఈ విషయాన్ని బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బొంతు



శ్రీనివాస రావు, అధ్యక్షులు వి సురేష్ కుమార్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అమరేషి లింగయ్య ఓ ప్రకటనలో తెలిపారు.

# జాతీయ స్థాయి సీసీఆర్‌టీ శిక్షణకు ఎంపికైన ఉపాధ్యాయుడు

- దుమ్ముగూడెం మండలం ఎస్‌జీటీ ఉపాధ్యాయుడు
జాతీయ స్థాయి శిక్షణకు ఎంపిక
- జిల్లాలో ఎంపికైన ఏకైక ఎస్‌జీటీ ఉపాధ్యాయుడు



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



విద్యార్థులకు విద్యాబోధన చేయుటలో బెస్ట్ ప్రాక్టిస్ ఉపాధ్యాయుడుగా దుమ్ముగూడెం మండలంలోని సింగవరం గ్రామపంచాయతీలో ఉన్న పెద్దపాడు ఎంపీపీఎస్ ఎస్‌జీటీ ఉపాధ్యాయుడు మళ్ళా మోహన్‌కుమార్ జాతీయ స్థాయిలో సీసీఆర్‌టీ శిక్షణకు ఎంపికయ్యాడు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోనే ఎస్‌జీటీ ఉపాధ్యాయుల్లో మోహన్‌కుమార్ ఒక్కడే ఎంపికవ్వడం గమనార్హం. ఇటీవల మే నెలలో ఎస్‌సీఆర్‌టీ (స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్) హైద్రాబాద్ వారిచే నిర్వహించిన ప్రాక్టిస్ కార్యక్రమంలో జిల్లా స్థాయిలో పాల్గొని ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి మోహన్‌కుమార్ నామినేట్ అయ్యాడు. హైద్రాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ (మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవెలప్‌మెంట్) ఇన్సిస్టిట్యూట్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ఎస్‌జీటీ ఉపాధ్యాయుల బెస్ట్ ప్రాక్టీస్‌లో పాల్గొనగా అక్కడ బెస్ట్ ప్రాక్టీస్ ఉపాధ్యాయుడుగా 100 మందిని అధికారులు ఎంపిక చేశారు. అందులో భద్రాద్రికొత్తగూడెం జిల్లా నుంచి మోహన్‌కుమార్ ఒక్కడే ఎంపికయ్యాడు. ఇదిలా ఉండగా … జాతీయ స్థాయిలో ఎన్‌ఈపీ 2020 కార్యక్రమానికి సంబంధించి కొత్త విద్యావిధానానికి కొంతమంది ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. కల్చరల్‌గా యాక్టీవ్‌గా ఉన్న ఉపాధ్యాయులను ఎంపిక చేసి జాతీయ స్థాయి సీసీఆర్‌టీ శిక్షణకు పంపించనున్నారు. అందులో మోహన్‌కుమార్ కూడా జిల్లా నుంచి ఒక్కడే ఎంపికయ్యాడు. ఈ నెల 10వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఎంపికైన ఉపాధ్యాయుడు మోహన్‌కుమార్ జాతీయ స్థాయిలో ఇచ్చే శిక్షణలో పాల్గొననున్నాడు. విద్యార్థులకు విద్యాబోధనలో ఉపాధ్యాయులు చూపించిన కిప్స్, మెథడ్స్‌లో మోహన్‌కుమార్ టీచింగ్ విద్యార్థులను ఆకర్షించే విధంగా ఉండడంతో ఆయనను జాతీయ స్థాయిలో పాల్గొనుటకు అధికారులు ఎంపిక చేశారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా నుంచి ఎస్‌జీటీ ఉపాధ్యాయుల్లో మోహన్‌కుమార్ ఒక్కడే జాతీయ స్థాయి శిక్షణలో పాల్గొనుటకు వెళ్ళడం పట్ల పలువురు ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు.

# వన ప్రేమికుడు పూనెం నాగరాజు

- కర్తవ్య నిర్వహణలో నిబద్ధత
- బాధ్యతల పట్ల అంకుటిత దీక్ష
- అడవికి ప్రాణం పోసిన ఉద్యోగి
- వనాలుగా మారి అడవుల్లో
కలిసిన ప్లాంటేషన్

**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 7 :**

అటవీ శాఖలో ఉద్యోగం అంటే కత్తిమీద సాములా ఉన్న పరిస్థితులలో ప్రకృతినే ప్రాణంగా భావించి ఉద్యోగ బాధ్యత తో గత పదిహేను సంవత్సరాలుగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ విధులను నిర్వర్తిస్తూ అడవిని రక్షిస్తూ,కొత్త వనాలను, కృత్రిమంగా కొత్త అడవులను సృష్టిస్తూ పలు అవార్డులను అందుకున్న వన ప్రేమికుడు పూనెం నాగరాజు గిరిజన గ్రామంలో,పచ్చని అడవి మధ్య పుట్టిన పూనెం నాగరాజుకు చిన్నప్పటి నుండి ప్రకృతి అంటే ప్రేమ ఎక్కువ.చిన్నప్పటి నుండి విద్యారంగంలో రాణిస్తూ బోటనీ లో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు.ఈ క్రమంలో 2010 వ సంవత్సరంలో తన 24 వ ఏట అటవీ శాఖలో వచ్చిన ఉద్యోగవకాశాల్లో మొదటి ప్రయత్నంలోనే మూడు ఉద్యోగాలను సాధించాడు ఈ క్రమంలో ఫారెస్టు బీట్ ఆఫీసర్ గా ఖమ్మం,పాల్వంచ,రేంజ్ లలో,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గా భద్రాచలం రేంజ్ లో ఎంపిక అయ్యాడు.2010 వ సంవత్సరంలో భద్రాచలం రేంజి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గా విధుల్లో చేరాడు.ఆ రోజు నుండి ఈ రోజు వరకు పూర్తిగా ఏజెన్సీ ప్రాంతంలోనే విధులు నిర్వర్తిస్తూ అటవీ భూములను వందల హెక్టార్ లలో అన్యాక్రాంతం కాకుండా కాపాడుతూ తన కర్తవ్యాన్ని అంకుటిత దీక్ష తో నిర్వహిస్తున్నాడు.తన 15 ఏళ్ల సర్వీస్ లో ఎన్నో ఆటుపోట్లను,ఎన్నో ఒడిదొడుకులు,రాజకీయ ఒత్తిడులు,స్వార్థపూరిత కుట్రలకు గురిచేసినా పట్టువదలని సంకల్పంతో అడవిని అన్యాక్రాంతం కాకుండా ,అన్యాక్రాంతం అయిన భూములను తిరిగి స్వాధీనం చేసుకొని నూతనంగా ప్లాంటేషన్ చేపించి అడవులను సృష్టించి,పలువురి మెప్పు పొందాడు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోను మొక్కవోని ధైర్యంతో ఎన్ని కష్టాలు,బెదిరింపులు వచ్చినా తట్టుకొని తన బాధ్యతలను నిర్వర్తించాడు.తను అటవీ శాఖలో విధుల్లో చేరిన దగ్గరనుండి ఉన్నత అధికారుల నియమ నిబంధనలను తూ చా తప్పకుండా పాటిస్తూ గడచిన పదిహేను సంవత్సరాలుగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు..వీరి 15 సంవత్సరాల సర్వీసు కాలంలో కర్తవ్య నిర్వహణ లో ఎన్ని కష్టాలోచ్చినా, నష్టాలు వచ్చినా వందల హెక్టార్ల అటవీభూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడి నూతనంగా ప్లాంటేషన్ చేపించారంటే ఉద్యోగం పట్ల వీరికి ఉన్న బాధ్యత, చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చు.కరోనా లాంటి కష్టకాలంలో కూడా ఎన్ని అనారోగ్య సమస్యలు ఎదురైనా నిరంతరం శ్రమించాడు.ఇప్పటివరకు నాగరాజు నిర్వర్తించించిన విధులకు గాను,చేసిన సేవలకు గాను,నూతన ప్లాంటేషన్ కు గాను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా,జిల్లా ఫారెస్ట్ అధికారి చేతుల మీదుగా డివిజన్ అటవీ అధికారుల చేతుల మీదుగా తను నిర్వర్తించిన విధులకు,బాధ్యతకు ఉత్తమ ఉద్యోగి గా అవార్డులు ప్రశంసా పత్రాలు పొందినాడు.ఇటీవల స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కూడా విధుల్లో తను కనపరిచిన ప్రతిభకు గాను ఉత్తమ ఉద్యోగి గా ప్రశంసాపత్రం లభించింది.అటవీ శాఖలో ఉద్యోగం అంటేనే ప్రకృతి ఒడిలో సవాళ్లతో కూడుకున్నది. తను అడవులను రక్షించడానికి వన్యప్రాణులను కాపాడటానికి అక్రమ మైనింగ్ చెట్ల నరికివేత వంటి వాటిని అరికట్టడానికి నిరంతరం కృషి చేసాడు.పోడు భూముల వివాదాలు ఉన్న ప్రాణుల దాడులు వారి జీవితంలో కొన్ని సవాళ్లు అయితే గ్రీన్ వారియర్ అని పిలవబడే ఈ నాగరాజు అటవీ సంరక్షణలో కీలకపాత్ర పోషిస్తూనే నిరంతరాయంగా పనిచేస్తూ తన వృత్తిని నిర్వహిస్తున్నాడు. అడవులలో సుదూర ప్రయాణం గుట్టలు ఎక్కటం వంటి శారీరక శ్రమతో కూడిన పనులు నిర్వర్తించడం సంరక్షణకు అవసరమైన వనరులు లేకపోవడం తక్కువ సౌకర్యాలతో ఎక్కువ పనిచేయటం ఇతని నైజం.తన ఉద్యోగాన్ని బాధ్యతలను దైవంగా భావించి ఎన్నో అవార్డులు రివార్డులు అందుకున్న ఈ వన నాగరాజు కి సరైన ప్రోత్సాహంతో ప్రమోషన్ ఇస్తే మరింత రెట్టింపు ఉత్సాహంతో అటవీ సంరక్షణ బాధ్యతలు నిర్వర్తించే అవకాశం ఉంటుందని ప్రకృతి ప్రేమికుల మనసులో మాట.వివిధ శాఖల్లో చిన్నపాటి ఉత్తమ ప్రతిభ చూపినందుకే ప్రోత్సాహకంగా ప్రమోషన్ లు లభిస్తాయి.కానీ ఈ వన ప్రేమికుడిని ఉన్నతాధికారులు ఎప్పుడు కరుణిస్తారో వేచి చూడాలి మరి.





# పినపాక ఏజెన్సీలో రూ.125 కోట్లతో అభివృద్ధి పనులు

- ప్రజలకు ఉపయోగపడేలా అన్ని రకాల పనులు
- అవసరమైన మర్ని నిధులు తీసుకువస్తా
- పినపాక ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్07 :**



పినపాక నియోజకవర్గంలోని రూ.125 కోట్లతో పలు రకాల అభివృద్ధిపనులు చేపట్టనున్నట్లు. అన్ని రకాల పనులు త్వరలోనే ప్రారంభించనున్నట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పినపాక ఏజెన్సీప్రాంతంలోని 7 మండలాల్లోని మారుమూల గ్రామాల్లో రూ. 125 కోట్లతో అవసరమైన లింకు రోడ్లు, అంతర్గత రోడ్లు, డ్రైన్లు, అంగన్వాడీ కేంద్రాల వంటి పలు రకాల అభివృద్ధిపనులు ప్రారంభించనున్నట్లు, ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం సీఆర్ఆర్ రూ.15 కోట్లు ఎంఆర్ఆర్ 14 కోట్లు, ఎస్టీఎస్‌డీఎఫ్ రూ.9 కోట్లు, అంగన్‌వాడీ బిల్డిగ్స్‌కు రూ.1 కోటి, ఎసీడీఎఫ్ రూ.2.82 కోట్లు, ఈజీఎస్(1) రూ.11.50 కోట్లు, ఈజీఎస్(2) రూ.13 కోట్లు, డీఎంఎఫ్ రూ. 4 కోట్లు, ట్రైబుల్ వెల్ఫేర్ రూ.30.19 కోట్లు, సీఎస్ఆర్ రూ.10 కోట్ల చొప్పున సుమారు 125 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసిందన్నారు. ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధిపనుల కోసం నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడేలా అన్ని రకాల పనులు ప్రారంభం కానున్నాయన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం అవసరమైన మర్ని నిధులు తీసుకువస్తానన్నారు. ప్రతి మండలానికి అభివృద్ధిపనుల్లో ప్రధాన్యతను ఇస్తున్నట్లు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు ప్రధానంగా బూర్గంపాడు మండలంలో సారపాక, మణుగూరు మండలంలో కూనవరం గ్రామపంచాయతీల్లో పెద్ద సంఖ్యంలో నిధులు ఖర్చు చేస్తున్నట్లు అవసరమైన అన్ని రకాల పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. అశ్వాపురం మండలంలో తుమ్మల చెరువు, మణుగూరు మండలంలో రేగులగండి చెరువులతో పాటు రథంగుట్ట వెన్నెల జలపాతాలను పర్యాటకంగా అభివృద్ధి చేయనున్నట్లు, ఇందు కోసం పీసీసీఎఫ్ సువర్ణ పర్యటించినట్లు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, కూచిపూడి బాబు, సుబ్బారెడ్డి, పాతూరి వెంకన్న, పాల్గొన్నారు.

# బిజినెస్ రంగంలో రాణిస్తున్న నాగేంద్ర రెడ్డి..

**సత్తుపల్లి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :**



సత్తుపల్లి పట్టణానికి చెందిన తానికొండ నాగేందర్ రెడ్డి టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో సేవలందిస్తూ అతి తక్కువ కాలంలోనే చీఫ్ బిజినెస్ లీడర్ గా ఎదిగారు. వివరాల్లోకెళ్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి మొదటి సిబిఐ గా నిలిచిన ఆయనఇంతకుముందు వేలాది నిరుద్యోగులకు శిక్షణ,ఉపాధి అవకాశాలు కల్పించి, తరువాత టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్‌లో కెరీర్ ప్రారంభించి ఇన్సూరెన్స్ రంగం లో కూడా ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఇన్సూరెన్స్ ద్వారా వేల కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పిస్తున్నారు. కష్టపడి పనిచేసి, నాయకత్వ నైపుణ్యాలను నిరూపించి, కస్టమర్ల విశ్వాసాన్ని గెలుచుకుని, ఈ ప్రతిష్టాత్మక ప్రమోషన్ సాధించారు. ఆయన విజయంపై కంపెనీ ఎంప్లాయిస్, తోటి లీడర్స్, అడ్వైజర్స్ త్వరలోనే పార్టనర్ కావాలి అని హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# త్రివేణిలో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు

ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:



త్రివేణి ప్రైమరీ విద్యార్థుల గ్రాండ్ పేరెంట్స్ ను స్కూల్‌కి పిలిపించి వారి విశిష్టతను ఉమ్మడి కుటుంబం గొప్పతనాన్ని పిల్లలకు తెలియజేస్తూ పిల్లల ముందు వారి గ్రాండ్ పేరెంట్స్ ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రివేణి సంస్థల అధిపతి గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ.. తాతలు, అమ్మమ్మలు, నానమ్మలకు.. పిల్లలకు ఉండే బాండింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వారి మధ్య ఉండే అనుబంధం ముచ్చట గొలుపుతుంది. మనవళ్లు, మనవరాళ్లను వారు చూసుకునే విధానం ముచ్చటేస్తుంది. వారు అల్లరి చేస్తే చాలా ఆనందపడతారు. వారితో కబుర్లు చెబుతారు. వారు చెప్పేది మొత్తం వింటారు. వారికి చిన్న గాయమైనా వారికే తగిలినంత బాధ పడిపోతుంటారు. పిల్లలు ఉన్న ప్రతి ఇంట్లో గ్రాండ్ పేరెంట్స్ తప్పక



ఉండాలని తెలియజేశారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గ్రాండ్ పేరెంట్స్ అలాగే పిల్లల మధ్య ఎమోషనల్ బంధం ఉంటుందని చాలా అధ్యయనాలు వెల్లడించాయిని చెప్పారు. ఇది పిల్లలు అన్ని రకాలుగా ఎదగడానికి ఉపకరిస్తుందని తేల్చాయని వారి మధ్య ఉండే బాండింగ్ వల్ల ఇద్దరికీ ఎంతో ప్రయోజనం ఉంటుందని, చిన్న పిల్లలతో కబుర్లు చెప్పుకుంటూ, ఆడుకునే వృద్ధుల్లో వృద్ధాప్యం వల్ల వచ్చే కొన్ని సమస్యలు ఆలస్యంగా కనిపిస్తాయని పిల్లలు కొత్త విషయాలను నేర్చుకునేందుకు వృద్ధులు ఎంతో సాయం చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ , పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద పోలీస్ కమిషనర్ పూజలు

## - ఘనంగా నిమజ్జనం కార్యక్రమం

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:

గణేష్ నిమజ్జనం పురసస్క రించుకొని పోలీస్ హెడ్ క్వాటర్స్ పోలీస్ కుటుంబాలు ఏర్పాటు చేసుకున్న గణేష్ విగ్రహాన్ని ఆదివారం నిమజ్జనం చేశారు. పోలీస్ సిబ్బంది శనివారం గణేష్ బందోబస్త్ విధులకు హాజరు కావడంతో ఆదివారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, పోలీస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సిబ్బంది ప్రకాష్ నగర్ మున్నేరు ఘాట్ వద్ద గణనాధుడి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. పోలీస్ కమిషనర్ నిమజ్జనం కార్యక్రమాన్ని తిలకించారు.



# లడ్డు దక్కించుకున్న కేశవరెడ్డి మిత్ర బృందం..

## - శ్రీకోదండ రామాలయం గణపతి లడ్డు లక్ష ll, వేలు..
## - లడ్డు దక్కించుకున్న సోమిశెట్టి వాసంతి శ్రీధర్
## - ముగిసిన వినాయక నవరాత్రులు...

సత్తుపల్లి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :



వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు శనివారం రాత్రి గణనాథుల్ని నిమజ్జనం చేయటంతో ఈ ఉత్సవాల వేడుకలు దిగ్విజయంగా ముగిసి నట్లయింది. పట్టణ పలు వీధుల్లో ఉత్సవ కమిటీ ల ఆధ్వర్యంలో , మండలంలో పలు గ్రామాల్లో శనివారం అంగరంగ వైభవంగా పట్టణ గ్రామాల్లో ప్రత్యేక వాహనాల్లో వివిధ వేషధారణ మధ్య కోలాటం నృత్యాలు డాన్సులతో గణనాధులను ఊరేగించి బేతుపల్లిచెరువులో రాత్రి నిమజ్జనం చేశారు. అత్యంత వైభవంగా జరిగిన గణనాథులు ఊరేగింపులలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పాల్గొని వారితోపాటు నృత్యం చేశారు.

## - రింగ్ రోడ్డు వద్ద గణనాథుల లడ్డులు వేలం..

పట్టణంలో ఏర్పాటు చేసిన గణనాథులు ఊరేగింపుల్లో అనంతరం పట్టణంలోని బోసుబొమ్మ రింగ్ రోడ్డు వద్ద రాత్రి 9 గంటల ప్రాంతంలో ఏర్పాటు చేసిన గణనాథుల చేతుల్లోని లడ్డుల వేలంపాటను ఆయా కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీ కోదండ రామాలయ ఆలయ ప్రాంగణంలో మండల పట్టణ ఆర్యవైశ్య సంఘాలు, వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ సంయుక్త ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ చైర్మన్, వందనపు సత్యనారాయణ కో చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ కమిటీ బాధ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని 11 రోజులు పాటు దిగ్విజయంగా పూజలు నిర్వహించారు. ఈ ఏడాది ఇక్కడ గణనాథుని వద్ద కలశం ఆకారంలో ఏర్పాటు చేసిన 20 కేజీల లడ్డుని ఆంధ్ర రాష్ట్రం తెనాలి నుంచి తయారు చేయించి తీసుకొచ్చి ప్రత్యేక పూజలు చేయటం విశేషం. ఊరేగింపు అనంతరం ఈ లడ్డు వేలం





పాట పోలిశెట్టి శివకుమార్ వ్యాఖ్యాతగా నిర్వహించగా లక్ష11 వేల రూపాయలు తో పట్టణానికి చెందిన సోమిశెట్టి వాసంతి శ్రీధర్ లు వేలంలో లడ్డూను పాడి దక్కించుకున్నారు. వేలంలో నీలాద్రి ట్రస్ట్ బోర్డు మెంబర్ గంగిశెట్టి జగదీష్ కుమార్, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు గుండు ఉమామహేశ్వర రావు, కిరాణా మర్చంట్ కళ్యాణ మండపం అధ్యక్షులు గుడిమెట్ల గాంధీ, వాసవి క్లబ్ అధ్యక్షులు సరాబు శివనాథ ప్రభు తదితరులు పాల్గొన్నారు. జేవిఆర్ పార్క్ డబల్ బెడ్ రూమ్ పక్కనే ప్రసన్న గణపతి మన గుడి మండపంలో ఏర్పాటు చేసిన గణనాధుని చేతిలో ఉన్న లడ్డు వేలంపాటలో మందపాటి కేశవరెడ్డి మిత్ర బృందం 4లక్షల 5 వేల కి దక్కించుకున్నారు. ఈ పార్క్ ఎదురుగా గణపతి విగ్రహం వద్ద మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజలా రాణి,గణేశులు ఏర్పాటు చేసిన మండపంలోని వినాయకుని లడ్డు వేలం పాట లో పట్టణానికి చెందిన సాత్విక్ నాయుడు లక్ష 20, వేలకి దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమానికి ప్రసన్న గణపతి నిర్వాహకులు కూసంపూడి శ్రీనివాసరావు, దొడ్డ శ్రీనివాసరావు, ఇమ్మినేని ప్రసాదు, మొరిశెట్టి సాంబశివరావు, పలు ఉత్సవ కమిటీ నిర్వాహకులు హాజరైన వారిలో ఉన్నారు.

## - సిఐ ఆధ్వర్యంలో బందోబస్తు...

గణేష్ నవరాత్రులు ముగిసి చివర రోజైన శనివారం రాత్రి పట్టణంలో గణనాథుల్ని అంగరంగ వైభవంగా ఊరేగింపు అనంతరం రాత్రి 10 గంటలకు బోస్ బొమ్మ రింగ్ సెంటర్ కు చేరుకున్నాయి. అయ గణనాథులు చేతుల్లో పూజలు అందుకున్న లడ్డూలను నిర్వాకులు ప్రతి యాట ఇదే ప్రదేశంలో యాలం పాట నిర్వహిస్తుంటారు. ఇక్కడ ఎలాంటి అల్లర్లు జరగకుండా ముందు జాగ్రత్తగా సీఐ తుమ్మలపల్లి శ్రీహరి ఆధ్వర్యంలో ఎస్సై ప్రదీప్ తన సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.




# వాసవి వారోత్సవాల్లో భాగంగా... మానసిక వికలాంగులకు అన్నదానం

ఖమ్మం కార్పోరేషన్ సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :



భాగంగా వాసవి క్లబ్ ఖమ్మం అధ్యక్షులు పసుమర్తి రామ్మోహన్రావు ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలో లో బల్లేపల్లి గ్రామం దగ్గరలో గల శాంతినికేతన్ మానసిక వికలాంగుల కేంద్రంలో 60 మంది వికలాంగులకు అన్నదానం నిత్యవసర సరుకుల వితరణ పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం ఉమ్మడి జిల్లా వాసవి క్లబ్స్ గవర్నర్ శ్రీ కొత్త వెంకటేశ్వరరావు క్యాబినెట్ కోశాధికారి శ్రీ గుంటుపల్లి దివాకర్ గుప్తా రీజన్ చైర్ పర్సన్ కొత్తూరి రమేష్ ఖమ్మం వాసవి క్లబ్ సెక్రటరీ వే చ్చా కృష్ణమోహన్ కోశాధికారి పసుమర్తి శ్రీనివాసరావు వికలాంగుల కేంద్రం టీచర్ పిల్లుట్ల మంజుల తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఓటర్ జాబితాపై నేడు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జిల్లా కలెక్టర్

ఖమ్మం, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త :

స్థానిక సంస్థల ఓటర్ జాబితాపై సెప్టెంబర్ 8న జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమీషనర్ స్థానిక సంస్థలైన ఎంపిటిసి, జెడ్పిటిసి వారీగా ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ ల జాబితా తయారు చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, దీనిపై జిల్లా స్థాయిలోని వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సెప్టెంబర్ 8న సాయంత్రం 4.30 గంటలకు కలెక్టరేట్ సమావేశం మందిరంలో సమావేశం ఏర్పాటు చేశామని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# 9న జాబ్ మేళా

## - జిల్లా ఉపాధి అధికారి శ్రీరామ్

**ఖమ్మం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో ఉద్యోగాలు కల్పించుటకు సెప్టెంబర్ 9న మంగళవారం ఉదయం 10.00 గంటలకు గాంధీ చౌక్ లోని కోటక్ మహేంద్ర బ్యాంక్ పైన గల రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్, ఖమ్మం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలో పని చేసే విధంగా రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో రిలేషన్ షిప్ మేనేజర్ పోస్టులకు ఏదేని డిగ్రీ అర్హత గల 18 నుండి 45 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 20 వేల నుండి 50 వేల వరకు ఉంటుందని అన్నారు. మొత్తం 25 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువతీ, యువకులు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గణేష్ నవరాత్రులు

**- స్వయంగా పర్యవేక్షించిన అశ్వాపురం సిఐ జి.అశోక్ రెడ్డి**

అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 7 :

మండల వ్యాప్తంగా ఈ సంవత్సరం గణేశ్ నవరాత్రుల ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసాయి.తొమ్మిది రోజుల పాటు పల్లెల్లో వాడవాడలా,ప్రధాన కూడళ్లలో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది.భక్తులు భక్తి శ్రద్ధలతో ఆ గణనాథుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు,సాయంత్రం వేళల్లో భజన బృందాలతో భజన,కోలాటాలు,సాంప్రదాయ నృత్యాలతో మారుమ్రోగినాయి.నవరాత్రులు నిర్వహించే కమిటీలు పలు చోట్ల,మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాల ను నిర్వహించారు.తొమ్మిది రోజులు పూజలందుకున్న ఆ విఘ్నేశ్వరుని నిమజ్జన కార్యక్రమాలు ,స్వామి వారి శోభాయాత్రలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా,నిమజ్జన కార్యక్రమప్పుడు



ప్రమాదాలు జరుగకుండా అశ్వాపురం సిఐ జి.అశోక్ రెడ్డి స్వయంగా పర్యవేక్షిస్తూ కమిటీల వారికి ప్రజలకు సూచనలు సలహాలు ఇచ్చారు. మొత్తానికి ఈ సంవత్సరం గణేశ్ నవరాత్రుల కార్యక్రమాలు అత్యంత ప్రశాంతకరమైన వాతావరణంలో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా మండల వ్యాప్తంగా ముగిసాయి.

## గణపతి లడ్డూ వేలం

**- 42 వేలు పలికిన లడ్డూ ప్రసాదం**

అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 7 :

గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మండలంలోని మొండికుంట రాజీవ్ స్ట్రీట్ లో నిర్వహించిన గణేష్ నవరాత్రుల లో భాగంగా 9 రోజులు పూజలు నిర్వహించుకుని శనివారం నిమజ్జనానికి బయలుదేరే ముందు నిర్వహించిన లడ్డు వేలం పాట కార్యక్రమంలో మొండికుంట గ్రామానికి చెందిన కొల్లు సత్యనారాయణ 42వేలకు లడ్డుప్రసాదాన్ని కైవసం చేసుకున్నారు.సత్యనారాయణకు కమిటీ వారి



ఆహ్వానం మేరకు ప్రత్యేక అతిథిగా విచ్చేసిన అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి చేతుల మీదుగా లడ్డు ప్రసాదాన్ని అందించి శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మనం ఏ పని తలపెట్టిన ఆటంకాలు కలుగకుండా చేపట్టిన పనులు విజయవంతం కావాలని మొట్టమొదటి పూజ వినాయకుడికి నిర్వహిస్తామని పేర్కొన్నారు ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని కమిటీ సభ్యులుమహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అయితే అశ్వాపురం మండల వ్యాప్తంగా నిమజ్జనం సందర్భంగా ఆ విఘ్నేశ్వరుని ముందు నవరాత్రులు పూజలు అందుకున్న ఆ లడ్డు ప్రసాదం వేలంపాటలో అత్యధిక ఖరీదుగా నిలిచిన ప్రథమ,ద్వితీయ స్థానంలో మొండికుంట నిలవటం గమనార్హం

## మణుగూరు ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 07 :

మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఆస్పత్రిలో వైద్య సేవలు పొందుతున్న రోగులతో మాట్లాడారు. వారికి అందుతున్న సేవలును అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎప్పుడు వైద్యులు అందుబాటులో ఉండాలని, వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్, డాక్టర్ గౌరీప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్,



కూచిపూడి బాబు, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జర్నలిస్ట్‌డే, టీచర్స్‌డే వేడుకలు

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్07 :



మణుగూరు మండల మాల మహానాడు సహకారంతో అంబేద్కర్ సేవసమితి ఆధ్వర్యంలో స్థానిక మౌనిక ఫంక్షన్ హాల్ నందు శనివారం రాత్రి జర్నలిస్టులు, టీచర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రినిపాల్ కెప్టెన్ దొడ్డి భద్రయ్య, ఎస్టీ రెసిడెన్షియల్ బాలికల కాలేజీ ప్రిన్సిపాల్ రాణి, ఏడీఈ, ఉమారావు, డీఈ భాస్కర్‌రావు, డాక్టర్ సంఘమిత్ర, డాక్టర్ ఇన్నయ్య, డీవైఎస్ఈ రామకృష్ణ, రామ్‌శంకర్,



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పప్పుల జాన్‌లు ముఖ్య అతిధులుగా హాజరై జర్నలిస్టులకు. ఉపాధ్యాయులకు శాలువా కప్పి జ్ఞాపికలను అందజేశారు. మండల అధ్యక్షులు వేర్పుల నరేష్, ప్రధాన కార్యదర్శి బూర్గుల సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్స్ దాసరి వెంకట్, వేర్పుల సురేష్, తోట ప్రసాద్, వేమూరి రవి, బూర్గుల సంజీవరావు, యేసురత్నం, సామాజిక కార్యకర్త కర్నె రవి, మయ్యా శ్రీనివాసరావు, వి.రవికుమార్, బి. కిరణ్, ఎం.ప్రణయ్, వి.నాగరాజు, దామల్ల వెంకన్న, బి.శేఖర్, సురేష్, కృష్ణ, కిరణ్, బాబు, బాబూరావు, దేవకరుణ, స్వరూప, కల్పన, స్వరూపారాణి, సువర్ణ, శైలజ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు అర్బన్‌పార్కును పరిశీలించిన పీసీసీఎఫ్ సువర్ణ

మణుగూరు, పభాతవార్త, సెప్టెంబర్07 :

మణుగూరు మండలంలో తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు సువర్ణ పర్యటించినట్లు మణుగూరు ఎఫ్‌డీవో సయ్యద్ మక్సూద్ మోహిద్దీన్ ఆదివారం తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె మణుగూరులో వన్యప్రాణి సంరక్షణ, అటవీ అభివృద్ధి





కార్యక్రమాలతో పాటు అర్బన్ పార్కులో అభివృద్ధి పనులు, రథంగుట్ట వెన్నెల జలపాతం, పగిడేరు గ్రామంలో వేడి నీరు బోర్లు, సెకండ్ ఫారెస్టు బ్లాక్‌లో వేసిన ప్లాంటేషన్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ డాక్టర్ బి.భీమానాయక్, డీఎఫ్‌వో జి.కృష్ణగౌడ్, ఎఫ్ఆర్‌వో ఉపేంద్ర, తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు.




## నేడు మండలంలో పర్యటించానున్న ఎమ్మెల్యే పాయం

పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 7:



నియోజవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు నేడు మండలంలో పర్యటించనున్నారు. మండల పరిధిలోని జానంపేట గ్రామంలో అయన కాంగ్రెస్ పార్టీ కార్యాలయన్ని ప్రారంభోత్సవం చేయనున్నారు. అనంతరం సామర్లకోట గ్రామం నుంచి క్రిష్టపురం గ్రామం వరకు నూతనంగా నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు అయన భూమి పూజ నిర్వహించనున్నారని మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటన విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలకు, కాంగ్రెస్ అభిమానులకు సూచించారు.

## ప్రజావాణి ప్రతీ సోమవారం

**- తహశీల్దార్ ఎ.మణిధర్**

అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 7 :



మండల తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10:30 నిమిషముల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు వరకు మండల ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడునని అశ్వాపురం తహశీల్దార్ ఎ మణిధర్ మండల ప్రజలకు తెలియ చేశారు.సోమవారం నాడు ఏదైనా సెలవు దినం ఉన్నచో తదుపరి పని దినము నాడు మండల ప్రజావాణి నిర్వహింపబడునన్నారు.ఈ కార్యక్రమమునకు అన్ని శాఖల మండలాధికారులు హాజరు అవుతారని ఇట్టి కార్యక్రమమునందు ప్రజా సమస్యలకు సంబంధిత శాఖ అధికారులచే దరఖాస్తులు స్వీకరింపబడునని, ఈ సదవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగ పరచుకొనవలసినదిగా ప్రజలను కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**- ఎఈ వేణు గోపాల్**

పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 07:

నేడు విద్యుత్ సరఫరాలో 33/11కేవీ ఇ బయ్యారం సబ్ స్టేషన్ లో అత్యవసర మరమ్మత్తులు నిమిత్తం 33కేవీ బయ్యారం ఫీడర్ లో రెండవ 33కేవీ లైన్ పని జరుగుతున్నదని ఇ బయ్యారం ఏ ఈ వేణుగోపాల్ తెలియజేశారు. విద్యుత్ కార్యాలయం నుంచి ఆదివారం మాట్లాడుతూ సోమవారం ఉదయం 9గంటల నుండి 12 వరకు బయ్యారం సబ్ స్టేషన్ పరిధి లో ఇ బయ్యారం,బయ్యారం క్రాస్ రోడ్డు,ఎంపీడీవో , తహసిల్దార్,గవర్న మెంట్ హస్పిటల్,కస్తూర్బా గాంధీ స్కూల్,మినీ గురుకులం పాఠశాల ప్రాంతలలో విద్యుత్ సౌకర్యం నిలిపివేస్తున్నట్లుగా తెలిపారు.అదేవిదంగా భూపాలపట్నం,పినపాక, సీతంపేట,గోపాలరావు పేట, తోగ్గూడెం,గోవిందాపురం, నారాయణ పురం, బోటిగూడెం,మడతన కుంట,ఉప్పాక,ఎల్లా పురం, ఐలాపురం,గొట్టెల్ల,సీతారాం పురం,సింగిరెడ్డి పల్లి, పాతరెడ్డి పాలెం, చింతల బయ్యారం, వెంకటరావు పేట, జగ్గారం,మొద్దులగూడెం, వేంకటేశ్వర పురం, మల్లారం,రాజుపేట,గడ్డం పల్లి,పొట్లపల్లి,గడ్డిగూడెం గ్రామాల్లో సైతం విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుంది అని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని అయన కోరారు.

# ఛత్రపతి మహారాజ్ సేవా సంఘం ఔదర్యం

**- శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో మెగా క్యాంప్ ఏర్పాటు**

**- ప్రారంభించిన డీ ఎస్ పి అబ్దుల్ రెహమాన్,సీ ఐ శివ ప్రసాద్**





**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 7 - ప్రభాతవార్త:**

నిరుపేదల కోసమే ఉచిత మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాధ్యులు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కూలీ లైన్ పోషమ్మ టెంపుల్ వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కొత్తగూడెం డీ ఎస్ పీ అబ్దుల్ రెహమాన్,త్రి టౌన్ సీ ఐ శివ ప్రసాద్ ప్రారంభించగా వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యి కంటి లోపాలను పరీక్షించుకున్నారు దాదాపు 300 మంది ప్రజలు ఓ పీ చూపించుకోగా అందులో 80 మంది ప్రజలు కంటి ఆపరేషన్ కు ఎంపిక అయ్యారు.. వారికి ఆపరేషన్ నిమిత్తం హైదరాబాదులోని శంకర కంటి హాస్పటల్ కు రేపు ఉదయం పంపడం జరుగుతుంది. ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలు ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘ నిర్వాహకులను కొనియాడుతూ నిండు మనసుతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతు నిరుపేదలకు ఇలాంటి క్యాంపుల ద్వారా ఉచిత వైద్యం అందించడం తమ బాధ్యత అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవ సంఘం రేఖ రాజశేఖర్,గునిగంటి చందర్, నమ్మి జగదీష్,పెద్దిరెడ్డి గోపి,సుంకు కనకరాజు, తెలంగాణ సురేష్, అత్తులూరి అరుణ్, వనమాల సుదర్శన్, నారాయణ సింగ్ ఠాకూర్ , దామర్ల కరుణాకర్, ఈర్ల శ్యామ్, కుసుమ నవీన్, అడపా నవీన్, కన్నా తదితరులు పాల్గొన్నారు.

# నాయుడు సత్యనారాయణ మృతి...

**- నివాళులర్పించిన డాక్టర్ మట్ట**

**సత్తుపల్లి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :**

మదర్ తెరిసా స్కూల్స్ యజమాని నాయుడు వెంకటేశ్వరరావు తండ్రి నాయుడు సత్యనారాయణ(70) గత కొన్ని రోజులు అనారోగ్యంగా ఉంటూ ఆయనఆదివారం మృతి చెందారు. ఆయనకు కూతురు కుమారుడు సంతానం, విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పట్టణంలోని గుడిపాటి రోడ్లో ఆయన నివాస గృహానికి వెళ్లి పార్థివ దేహానికి డాక్టర్ దయానంద్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నాయుడు వెంకటేశ్వరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట డిసిసిబి



డైరెక్టర్ చల్లగొండ్ల కృష్ణయ్య, పట్టణ అధ్యక్షుడు గాది చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, ఇమ్మినేని ప్రసాదు రావు, కమల్ పాషా మానుకోట ప్రసాద్ కొల్లి నరసింహారావు, బాబురావు పాల్గొన్నారు.

# జువ్వ శేషగిరికి నివాళులర్పించిన డాక్టర్ దయానంద్

**సత్తుపల్లి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :**

రాష్ట్ర పంచాయతీరాజ్ మహిళ శిశుసంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ముఖ్య అనుచరులు, జాలిపర్తి గోపి మామయ్య జువ్వ శేషగిరి ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆంధ్ర ప్రదేశ్ లోని తిరువూరు నియోజకవర్గం కొర్లమండ గ్రామంలోని జువ్వ శేషగిరి స్వగృహానికి వెళ్లి డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ



సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇమ్మినేని ప్రసాద్ రావు ఉన్నారు.

# కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి

**కల్లూరు, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త**

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం 8వ తేదీ చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దండు ఆదినారాయణ వ్యవసాయ కార్మికులను కోరారు. మహాలక్ష్మి పథకం ద్వారా 2,500 వృద్ధాప్య పింఛన్ ,వితంతు పింఛన్ 4000 ఇవ్వాలని వికలాంగు పింఛన్లు 6000 ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 8వ తేదీన జరిగే కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలని జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కోరారు కూలీల సమస్యలు పరిష్కరించి ప్రతి కుటుంబంలో మహిళలకు 50 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరికి 6000 పెన్షన్ వృద్ధాప్య వితంతు పింఛన్ లను పెంచి ఇవ్వాలని ఇందిరమ్మ ఇల్లు వర్షా కార్మికులకు ఇవ్వాలని పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఉపాధి హామీ పథకం నిధులు కేటాయించాలని అర్హులైన పేదలందరికీ పెంచల మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. కల్లూరు లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలు సామాన్యులు బతకలేని పరిస్థితిలో ఉందని ధరల మీద ధరలు పెరిగి సామాన్యుడి జీవితం అతలాకుతలం అవుతుందని జిఎస్టి పేరుతో పది సంవత్సరాలు పాటు ప్రజలను దోచుకున్న ప్రభుత్వం నేడు జిఎస్టి తగ్గించమని గొప్పలు చెప్పుకుంటుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘ నాయకులు దయాకర్ రావు, ఎస్ కె లాల్ మహమ్మద్, వెంకటేష్, రత్నం, షాకీర్ ,ప్రసాద్ తెలిపారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పసుమర్తి

***కల్లూరు, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త:***

కల్లూరు మున్సిపాలిటీ ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు కల్లూరు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయక నిమజ్జనం సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కమిటీ సభ్యులు, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, హనుమతండ మాజీ సర్పంచ్ ధరావత్ మోహన్ నాయక్, మాజీ ఎంపీటీసీ దామల రాజు, భూక్య శివకుమార్ నాయక్, కుసునూరు బాల నాగేశ్వరరావు, నోటి కృష్ణారెడ్డి,



కుంచాల గురవయ్యా, బొల్లం ఉపేందర్ గౌడ్, లాయర్ రామ నరసింహారావు, ఉబ్బన రాంబాబు, జంగం నరసింహారావు, బొద్దు తిరుపతిరావు, బానోతు లాల్ సింగ్ కల్లూరు సోషల్ మీడియా కోఆర్డినేటర్ మూకర విజయరావు తదితర కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# కారుణ్య నియామకాల కోసం ఇంటర్వ్యూ..

**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :**



ఇల్లందు ఏరియా జి.యం. వి.కృష్ణయ్య ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల కోసం మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగి వారసులకు జి.యం కార్యాలయం లో ఆదివారం ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ సందర్భముగా డి.జి.యం.(పర్సనల్) అజ్మీర, జే.కె.ఒసి ప్రాజెక్ట్ ఆఫీసర్ కృష్ణ మోహన్ మాట్లాడుతూ, ఇల్లందు ఏరియా జే.కే.5 ఉపరితల గని నుండి కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగుల వారసులకు వారి కుటుంబ సభ్యుల సాక్షుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అన్నివివరాలు నమోదు చేయడమైనదని, ఇంటర్వ్యూలు పూర్తి అయిన తరువాత అందరిని వైద్యపరీక్షల కొరకు పంపించి తరువాత నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ అజయ్, సూమాలత, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కార్యాలయ ముట్టడిలో పాల్గొనం..

**ఇల్లందు టౌన్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:**

జీవో నెంబర్ 99 ని అనుసరించి రోస్టర్ పాయింట్ 22 వ్యతిరేకిస్తూ ఈనెల 8న జరగనున్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ముట్టడిలో తాము పాల్గొనడం లేదని మాల మహానాడు ఇల్లందు నియోజకవర్గ నాయకులు పండగ ప్రసాద్, తొమ్మిదల బిక్షం తెలిపారు. ఆదివారం స్థానిక సుభాష్ నగర్ లో జరిగిన నియోజకవర్గ మాల మహానాడు సమావేశంలో వారు మాట్లాడారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షుడిగా ఉన్న అద్దంకి దయాకర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీగా కొనసాగుతున్నాడు అన్నారు. మరోవైపు ఎమ్మెల్యేల క్యాంప్ కార్యాలయాల ముట్టడి అని పిలుపునివ్వడం అంటే ద్వంద వైఖరిని అవలంబించడమేనన్నారు. ముందుగా ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి ఇటువంటి నిరసన కార్యక్రమాలకు పిలుపునిస్తే మాలలు నమ్ముతారన్నారు. నువ్వు కొట్టినట్టు చెయ్యి, నేను ఏడిసినట్టు నటిస్తాను అన్న చందంగా వ్యవహరిస్తే తాము దూరంగా ఉంటామన్నారు. నిజాయితీగా, నిబద్ధతతో పనిచేసే ఏ సంఘానికి అయినా తమ సంఘ జాతీయ అధ్యక్షులుగా ఉన్న ఎర్రమళ్ళ రాములు, పూల రవీందర్ ఆధ్వర్యంలో మద్దతు ఇస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆ సంఘ నాయకులు బి.ఎన్ గోపాల్, బాబు, గడ్డి శీను తదితరులు ఉన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల నూతన కమిటీ

**కల్లూరు, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త:** కల్లూరులోని విజ్ఞాన్ పాఠశాలలో ఆదివారం జరిగిన విశ్రాంతి ఉద్యోగుల సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వేల్పుల కృష్ణయ్య, కార్యదర్శిగా ఫ్రాన్సిస్ ,కోశాధికారిగా సముద్రాలు పుల్లారావు, లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమానికి జిల్లా కమిటీ అధ్యక్షులు కృష్ణయ్య కార్యదర్శి సుబ్బారావు ఎన్నికల అధికారిగా కేశవరెడ్డి లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులకు అందాల్సిన డిఏలు ఆరోగ్య భీమా బకాయిలు తదితర సౌకర్యాలు అన్నిటిని కూడా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు.



# లచ్చాపురంలో మంచినీటి బోరు పనులు

దమ్మపేట, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):
మండల పరిధిలోని రాచూరుపల్లి పంచాయతీ లచ్చాపురం గ్రామంలో



మంచినీటి బోరు పనులను ఆదివారం ప్రారంభించారు. లచ్చాపురంలో త్రాగునీటి సమస్య ఉందని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే జారె ఆదివారం గ్రామానికి బోర్‌వెల్‌ను పంపించి బోరు వేయడానికి ఏర్పాట్లు చేశారు. మంచి నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడంతో ఎమ్మెల్యే జారెఆదినారాయణకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపార

# పేట వ్యవసాయ కళాశాల విద్యార్థులతో మంత్రి తుమ్మల

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును స్థానిక వ్యవసాయ కళాశాల విద్యార్థులను ఆదివారం



కలిశారు. మంత్రి తుమ్మల అశ్వారావుపేట పట్టణ సమీపంలో గల తన వ్యవసాయ క్షేత్రంకు వచ్చిన నేపథ్యంలో కళాశాలకు చెందిన చివరి సంవత్సరం విద్యార్థులు అక్కడకు వెళ్ళి తుమ్మలతో ముచ్చటించారు. ఈ క్రమంలో వ్యవసాయంలో అవలంభిస్తున్న విధి విధానాలు, రసాయన ఎరువుల వాడకం తగ్గించి అధిక దిగుబడి సాధించే మెలుకవలతో పాటు పలు విషయాలపై మంత్రితో విద్యార్థులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, వ్యవసాయ కళాశాల డీన్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న ఆర్కె పురం

**హెచ్ఎం రత్న కిరణ్ అభినందించిన జిల్లా అధికారులు**

**హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు,**

**గ్రామస్తులు కృషికి ఫలితంగా జిల్లా స్థాయిలో రెండవ సారి రత్న కిరణ్ కు బెస్ట్ అవార్డు**

కామేపల్లి, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):
కామేపల్లి మండలం రామకృష్ణాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు ఎం.రత్న కిరణ్ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు.జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమం లో రత్న కిరణ్ కు జిల్లా



కలెక్టర్,జిల్లా అదనపు కలెక్టర్,జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీజ ఉత్తమ పురస్కారం ను అందజేశారు.శాలువా కప్పి సత్కరించి సేవలను ప్రశం సించారు. హెచ్ఎం రత్న కిరణ్ బాధ్యతా యుతంగా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ సమగ్ర విద్యాభివృద్ధికి,సామాజిక అభ్యున్నతికి



పాటుపడ్డారు. పాఠశాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ఆదర్శంగా నిలిపారు. హెచ్ఎం వృత్తికే వన్నె తెచ్చి స్ఫూర్తిదాయకంగా నిలిచారు.విద్యార్థులలో క్రమశిక్షణ, సబ్జెక్టుల వారీగా సామర్థ్యాల పెంపుదల, విద్యార్థుల నమోదు, ప్రగతి సాధన తదితర అంశాలలో రత్న కిరణ్ విశేష కృషి చేశారు.ఆమె చేసిన కృషికి గుర్తింపుగా జిల్లా స్థాయిలో రెండవసారి బెస్ట్ అవార్డును అందుకోవడం జరిగింది.కాగా హెచ్ఎం రత్న కిరణ్ ఉత్తమ ఉపా ధ్యాయ పురస్కారం అందుకోవడం పట్ల ఎంఈఓ జి.వెంకట్, సహోపా ధ్యాయు రాలు సుశీల,విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు,మండల పరిధిలోని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశారు.హెచ్ఎం రత్న కిరణ్ సేవలను ప్రశంసించారు.

# పామాయిల్ ఫ్యాక్టరీని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి తుమ్మల

**రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టాలి**

**ఆత్మగౌరవంతో ఆరోగ్యంగా ఉండేది వ్యవసాయ రంగమే**

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):
అశ్వారావుపేట పామాయిల్ కర్మాగారాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫ్యాక్టరీ తరచూ బ్రేక్‌డౌన్ అవుతున్న నేపథ్యంలో ఆయిల్‌ఫెడ్ జనరల్ మేనేజర్ సుధాకర్‌రెడ్డి, మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డిలతో కలిసి కర్మాగారంలో ప్రతీ విభాగాన్ని తనిఖీ చేసి తరచూ మరమ్మత్తులు, తరచూ బ్రేక్ డౌన్, ఇతర సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు అవుతుండగా 20లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగుకు అనుకూల వాతావరణం ఉందని అన్నారు. ఒక్కో ఉమ్మడి జిల్లాకు లక్ష ఎకరాల చొప్పున 10లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగుచేయడమే తమ లక్ష్యమని అన్నారు. రాష్ట్రంలోని సిద్ధిపేటలో నిర్మితమౌతున్న పామాయిల్ ఫ్యాక్టరీ త్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగు తుందన్నారు. అదే విధంగా టన్ను పామాయిల్ గెలలు ధర రూ.25వేలు ఉండేలా ప్రోత్సహించాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి స్వయంగా కలిసి వివరించడం జరిగిందన్నారు. ఆత్మగౌరవంతో ఆరోగ్యంగా ఉండేది ఒక్క వ్యవసాయ రంగమే అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రైతులకు మంచి భవిష్యత్ ఉందని, పామాయిల్ సాగులో తెలంగాణ దేశానికి హబ్‌గా మారనుందని అన్నారు. పామాయిల్‌లో అంతర్‌పంటల సాగు రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని, ఆయిల్‌ఫెడ్‌తో పాటు ప్రైవేట్ రంగంలో పామాయిల్ రిఫైనరీ ఫ్యాక్టరీలు ఏర్పాటుతో పాటు పామాయిల్ రైతులకు దీర్ఘకాలిక మేలుకు కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలపాటి రామచంద్రప్రసాద్, చెన్నకేశవరావు, బండి భాస్కర్, ఎస్‌కె పాషా తదితరులు పాల్గొన్నారు.






# నాచారంలో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ

దమ్మపేట, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):
మండల పరిధిలోని నాచారం గ్రామంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభను నిర్వహించారు. కె యలమంద అధ్యక్షతన జరిగిన ఈ సభలో నాయకులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి




సుఖ ప్రదమైన జీవితం గడపడానికి ఎన్నో అవకాశాలు ఉన్నప్పటికీ వాటిని వదులుకొని ప్రజల కోసం త్యాగాల బాటన నడవాలని ఎర్ర జెండా చేతపట్టారు అని అన్నారు. ఏచూరి తనను ఒక వ్యక్తి గా ఎప్పుడు భావించుకోలేదని, ఒక పెద్ద ఉద్యమం లో తానోక భాగంగా వ్యవహరించడం తన రాజకీయ నిబద్ధతకు నిదర్శనం అని అన్నారు. ఏచూరి పార్టీ లో నిర్వహించిన బాధ్యతలకు మించి విస్తారమైన కృషి చేశారు అని, రాజకీయాలకు అతీతంగా అందరు గౌరవించబడ్డ గొప్ప నాయకుల్లో ఏచూరి ఒకరని, ప్రజా సమస్యలు పరిష్కరించే కృషి లో ఏచూరి వారసత్వం కొనసాగించడమే ఆయనకు అర్పించే ఘనమైన నివాళి అని అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు దొడ్డ లక్ష్మీనారాయణ, పార్టీ మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, ఎంప్రాతి అప్పారావు, పిల్లి నాయుడు,చెన్నకేశవులు, మురహరి రఘు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబానికి పరామర్శ

నర్మెట, సెప్టెంబరు 7 (ప్రభాతవార్త):
నర్మెట మండలంలోని ఆగాపేటకు చెందిన వల్లంపట్ల వజ్రమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. ఈవిషయం తెలుసుకున్న డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి ఆదేశాలతో పార్టీ శ్రేణులు ఆదివారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. పరామర్శించిన వారిలో పిఎసిఎస్ డైరెక్టర్ కూకట్ల చంద్రమౌళి, పట్టణ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్, నాయకులు కొమర వెంకన్న, గౌరబోయిన కరుణాకర్, శనిగరం సుదర్శన్, కొత్త ఫిలిప్, బుడ్డ నరేష్, కందుల నవీన్, బొడ్డు ఎల్లయ్య, వల్లంపట్ల సుధాకర్, కందుల కిరణ్, చిన్న వెంకటయ్య, చిరంజీవి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయం

నర్మెట, సెప్టెంబరు 7 (ప్రభాతవార్త):
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని, గ్రామ గ్రామాన కాషాయ జెండా రెపరెపలా ఆడాలని కొయ్యడు నవీన్ గౌడ్ అన్నారు. జిల్లా అధ్యక్షుడు సూచనలతో మండలశాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు ఆధ్వర్యంలో ప్రభాస్ సంపర్క్ యోజన పల్లె పల్లెకు బిజెపి గడపగడపకు బిజెపి కార్యకర్త కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలకేంద్రంతో పాటు గండి రామవరంలో ప్రధాని నరేంద్రమోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేసిన అనంతరం వారు మాట్లాడారు. ప్రతీకార్యకర్త సైనికుడిలా పనిచేస్తూ బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామపంచాయతీలకు వందశాతం నిధులు ఆవాస్ యోజనలో పేదవారికి ఇండ్లు మరుగుదొడ్లు రైతులకు ఏడాదికి రూపాయలు 6వేలగ్రామీణ సడక్ యోజనలో రోడ్లు గ్రామాలలో సిసిరోడ్లు రేషన్ కార్డులు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఐదు కేజీల సన్నబియ్యం ఉపాధిహామీ పథకం బిజెపి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల మండల ఇన్చార్జి అంకుగారి శశిధర్‌రెడ్డి, జిల్లా, మండల నాయకులు బిక్షపతి, రంగుమురళి, మెతుకు సిద్ధులు, రాజు, జంగిటి నాగేశ్వర్, చెవుల రాజు, కొర్ర నరేష్, పాతూరు నారాయణరెడ్డి, కుర్ర సాయినాథ్, సుధాకర్, కొమురయ్య, శేఖర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

*తల్లాడ, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త*

అక్టోబర్ నెల 11వ తేదీన మండల కేంద్రమైన తల్లాడలో జరిగే తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ మహాసభలను (ఏఐటియూసి) ఖమ్మం జిల్లా రెండవ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు కార్మికులకు




పిలుపునిచ్చారు. ఆదివారం యూనివర్శల్ స్కూల్ నందు జరిగిన ఆహ్వాన సంఘ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కార్మికులకు నేరుగా నిత్యావసర వస్తువులు, వంట గ్యాస్, కోడిగుడ్లు సరఫరా చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

ఆహ్వాన సంఘం ఎన్నిక...

గౌరవ అధ్యక్షులుగా టికె. ప్రసన్నకుమార్, అధ్యక్షులుగా నిమ్మటూరి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి టి. లక్ష్మి, ఉపాధ్యక్షులుగా మహదేవ లక్ష్మి, సత్యావతి, కె. వెంకటలక్ష్మి, కార్యదర్శులుగా గుండెపొంగు మల్లేష్, షేక్ రంజాన్, కుంటా వెంకమ్మ, షేక్ రహీమున్నిసా, రమాదేవి, కర్రి రామాంజమ్మ, కోశాధికారిగా పద్మ, కార్యవర్గ సభ్యులుగా గుదే రాజ్యలక్ష్మి, మహదేవ రవళితో పాటు మరి కొంత మందిని కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## రైతుల సమస్యలను పరిష్కరించాలని కోటి సంతకాల సేకరణ

*తల్లాడ, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, సిపిఐ మండల సమితుల ఆధ్వర్యంలో



రైతులు ఎదుర్కొనటువంటి సమస్యలు పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు నల్లమోతు నరసింహారావు డిమాండ్ చేశారు. ఆదివారం ప్రధాని మోడికి కోటి సంతకాల సేకరణలో భాగంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ, దండు ఆదినారాయణ, జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ, రామకృష్ణ, మల్లేష్, శ్రీను, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నిమజ్జనం

*తల్లాడ, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త*

తల్లాడ పంచాయితీ శివారు నారాయణపురం గ్రామానికి చెందిన గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కోలాట నృత్యాలతో ఆకర్షణగా నిలిచారు. ట్రాక్టర్‌పై విగ్రహాన్ని ఊరేగించగా, కార్యక్రమంలో రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



## పట్టా లేని పేదల భూములకు పంట నష్ట సాయం వద్దా..?

**రైతు భరోసా పొందే వారికే పంట నష్టభరోసానా..?**

**పంట నష్ట నమోదుకు నోచుకోని దళితుల భూములు..!**

**సర్వే చేసి పట్టా లేదని తిరస్కరిస్తున్న క్లస్టర్ ఆఫీసర్లు..!**

**ప్రభుత్వ, ఇతర లిటిగేషన్,భూములకు పరిహారంకి అనర్హులే..**

**ఏవోఅయోమయంలో పేద ప్రజలు..!**

**ఆదుకోని పరిహారం ఇవ్వాలని వేడుకోలు...**

*కొణిజర్ల సెప్టెంబర్ 07 ప్రభాత వార్త:*

పట్టా దారు పాసుపుస్తకాలు లేని పేదల భూములకు పంట నష్టాన్ని నమోదు చేసి సాయం అందించాలా వద్దా అనంటే వద్దు అనే మాట వ్యవసాయ శాఖ అధికారులు నోట వినబడుతుందనేది అక్షరసత్యం.కాగా కేవలం పట్టాదారు పాస్ పుస్తకాలు ఉండి, రైతు భరోసా సాయం పొందుతున్న రైతులకే పంట నష్ట నమోదు చేసి సాయంకోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న వ్యవసాయ అధికారులు. ఇటు అసలే పాతిక పరక ఉన్న భూమిలో పంటలు వేస్తే భారీ వర్షాలకు దెబ్బతిని నష్టపోయామని, నష్ట పరిహారం ఇప్పించమని వ్యవసాయ అధికారులను అడిగితే, పట్టాదారు పాస్ పుస్తకాలు లేని ఇతర లిటిగేషన్, ప్రభుత్వ భూములకు పంట నష్ట నమోదు చేయడం కుదరదని అంటున్నారని పేద దళిత చిన్న, సన్నకారు రైతులు ఆవేదన చెందుతున్న వారి గోడుపై ప్రభాత వార్త ప్రత్యేక కథనం. వివరాల్లోకి వెళ్తే తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రధానంగా పెసర పంటలు పూర్తి స్థాయిలో దెబ్బతిని తుడుచిపెట్టుకు పోగా, ప్రత్తి, వరి పంటలు స్వల్పంగా దెబ్బతినడంతో పాటు కొణిజర్ల మండల పరిధిలో కూడా చాలావరకు పంటలు దెబ్బతిని రైతులు దుఃఖ సాగరం మునిగిన దుస్థితి నెలకొన్నది. ఇటు ప్రభుత్వం మేల్కొని ప్రకృతి విపత్తుగా పరిగణించి రైతులకు సాయం అందించాలనే యోచనలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంట నష్టం ఎంత మేర జరిగిందో మండలాల వారీగా సర్వే చేసి లెక్కల వివరాలు సిద్ధం చేసి పంపాలని ఆదేశించిన విషయం తెలిసిందే. కాగా వ్యవసాయ శాఖ అప్రమత్తమై, ఆయా గ్రామాల పరిది క్లస్టర్ల వారిగా సంబందిత ఏఈఓలు గత నాలుగు రోజులుగా కొణిజర్ల మండలంలో దెబ్బతిన్న పెసర పంటలను సర్వే చేపడుతుండగా, వివరాలు నమోదు మాత్రం కేవలం ఆయా రైతులకు పట్టాదారు పాస్ పుస్తకం ఉండి రైతు భరోసా పొందుతున్న వారి వివరాలు మాత్రమే నమోదు చేస్తూ, మిగతా పట్టాదారు పాస్ పుస్తకాలు లేని ప్రభుత్వ, ఇనాం, తదితర మాన్యం భూములను నమోదు చేయకుండా తిరస్కరిస్తున్నారు. ఇదేంటని రైతులు ప్రశ్నిస్తే మా పై అధికారులు మాకిచ్చిన ఉత్తర్వులు ప్రకారం మాత్రమే సర్వే చేయడం జరుగుతుందని మిగతా విషయాలు ఏమైనా ఉంటే సంబందిత మండల వ్యవసాయ అధికారిని సంప్రదించవచ్చని తెలుపుతున్న పరిస్థితి. ఇట్టి విషయమై పేద దళిత రైతులు మాట్లాడుతూ మా తాతలు తండ్రులనుండి వారసత్వంగా అనుభవంలో తలా పాతిక, పరకా సాగు చేసుకొంటూ ఉండగా ఆ కాస్త వర్షాలకు పంటలు సర్వం దెబ్బతిని ఆవేదన మిగిల్చిన దుస్థితి నెలకొని, ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్న తరుణంలో ఇలా పట్టాదారు పాస్ పుస్తకాలు లేవని తిరస్కరించడం దురదృష్టకరంఅని ఆవేదన వ్యక్తం చేసి.అన్ని విధాలా అండ దండలు ఉన్న ఉన్నత రైతులకే ప్రభుత్వ సాయం అందించి, ఏమి లేని నిరుపేదలకు పలు కొర్రీలు పెట్టి తిరస్కరించి పొట్ట కొట్టడం దుర్మార్గం అని రైతులు విమర్శిస్తూ,యంత్రాంగం స్పందించి పంట నష్టపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సహాయం అందించి ఆదుకోవాలని పేద దళిత చిన్న,సన్నకారు రైతులు విన్నవించుకొనుచున్నారు.ప్రభుత్వ, ఇతర లైటిగేషన్ భూములకు అనర్హతే.. ఏవో బాలాజి ప్రభుత్వ, ఇనాం, తదితర పట్టాదారు పాస్ పుస్తకాలు లేని భూములకు పంట నష్ట సర్వే తిరస్కరణపై స్థానిక కొణిజర్ల వ్యవసాయ అధికారి బాలాజి ని వార్త ప్రతినిధి చరవాణిలో వివరణ కోరగా పట్టాదారు పాస్ పుస్తకాలు లేని, ప్రభుత్వ, తదితర లిటిగేషన్ భూములకు సరైన ఆధారాలు లేనందున ప్రస్తుతం తిరస్కరించడం జరుగుతుందని, ఏమైనా ప్రభుత్వం పునరాలోచన చేసి ఆదేశాలిస్తే అన్ని భూములు సర్వే చేపట్టి పంట నష్ట నివేదిక అందించడం జరుగుతుందని తెలిపారు.






## యూరియా నిల్వలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మార్వో, ఎస్ ఐ

*కారేపల్లి: సెప్టెంబర్ 7 ప్రభాతవార్త*

సింగరేణి మండల కేంద్రంలోని సహకార సొసైటి కార్యాలయంలో నిల్వ



ఉన్న యూరియా బస్తాలను ఎమ్మార్వో అనంతుల రమేష్ ,ఎస్సై బైరు గోపిలు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు యూరియా నిల్వలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. రైతులందరికీ యూరియా అందుతుందని, ఎవరూ ఆందోళన చెందవద్దని అన్నారు. కార్యక్రమంలో సీవో బొల్లు హనుమంతరావు, సొసైటీ డైరెక్టర్ డేగల ఉపేందర్, పాల్గొన్నారు.

## గడిపర్తి శ్రీనివాస్ కు పలువురు నాయకులు నివాళి

*కారేపల్లి: సెప్టెంబర్7 ప్రభాతవార్త*



సింగరేణి మండలం మొట్లగూడెం గ్రామం లో కాంట్రాక్టర్ గడిపర్తి శ్రీనివాస్ ఆర్థిక లావాదేవీల విషయంలో మనస్థాపం చెంది, పురుగుమందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. ఆదివారం శ్రీనివాస్ భౌతిక కాయాన్ని పలు పార్టీల నేతలు సందర్శించి, నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు,చింత నిప్పుల చలపతిరావు,వజ్జా రామారావు, సొసైటీ డైరెక్టర్ కొత్తూరి రామారావు, ప్రముఖ వ్యాపారవేత్త కాటేపల్లి నవీన్, ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ శ్రీనివాసరావు , అడపా పుల్లారావు, బి ఆర్ ఎస్ నాయకులు కడియాల రాజు తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## నేడు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

*కారేపల్లి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:*

సింగరేణి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం (నేడు )ఉదయం 12 గంటలకు మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పొన్నూరు శ్రీనివాసరావు తెలిపారు . కారేపల్లి లో ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఎంపిటీసీ, జడ్పీటీసీ డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితాపై చర్చ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు, కార్యదర్శులు, ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీవో కోరారు.



## సత్తుపల్లిలో శ్రీకాంతాచారి విగ్రహా ఏర్పాటుకు సన్నాహం...

**సత్తుపల్లి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా పోరాడి మలిదశి ఉద్యమంలో తొలి అమరుడైనశ్రీకాంతాచారి విగ్రహాన్ని నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో ఏర్పాటు చేయటానికి సన్నాహక కమిటీ సమావేశమైంది. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సత్తుపల్లి కేంద్రంగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారి విగ్రహ ఏర్పాటుకు ఆదివారం నాడు ఆ సంఘ కార్యాలయంలో వివిధ సంఘాల నాయకులతో సన్నాహాక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రనమ లో పలు సంఘాల నాయకులు వారి అభిప్రాయాలను తెలిపారు. అనంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమ ఏర్పాట్లుకు అన్ని విధాలుగా సహకరిస్తున్న గౌరవ శాసనసభ్యులు డా మట్టా రాగమయి దయానంద్ కి ధన్యవాదలు తెలిపారు. ఈ సమావేశంలో విగ్రహ నిర్మాణ ఏర్పాట్లు, జన సమీకరణ, అతిధులుగా ఎవరెవరిని పిలవాలి అనే అనేకమైన



అంశాల మీద చర్చ జరిగిందని సెప్టెంబర్ నెల చివరి కల్లా విగ్రహ నిర్మాణం పనులను పూర్తి చేసుకుని, అక్టోబర్ మొదటి వారంలో మరొక సమావేశాన్ని ఏర్పాటు చేసి, విగ్రహ ఆవిష్కరణ తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో విశ్వబ్రాహ్మణ సంఘం నుంచి డి. ఎన్ చారి, తూముల నాగాచారి,బీసీ సంఘం నుంచి దుస్సా వెంకటేశ్వర్లు, తేళ్ళ రమేష్,మల్లెల శ్రీనివాస్, ప్రసాద్,సృజన సాహితీ సమైక్య బాధ్యులు రామకృష్ణ, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మధుసూదన్ రాజు,జాగృతి సాగర్ ,సిపిఐ( ఎమ్మెల్ )శరత్,రజక సంఘం సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు విరివాడ నాగభూషణం,పద్మశాలి సంఘం జిల్లా నాయకులు గద్దె వెంకటరామయ్య సింగరేణి ఏఐటీయూసీ నాయకులు ఉపేంద్ర చారి,కాగితపు వెంకటేశ్వరరావుతో ,లక్ష్మ చారి, మోహన చారి ,అనోతోజు కోటేశ్వరరావు తో పాట్టుగా వివిధ సంఘాలా నాయకులు పాల్గొన్నారు.

## గంగారం గ్రామ కమిటీ అధ్యక్షులుగా ముత్యాలరావు...

**సత్తుపల్లి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :**



సత్తుపల్లి మండలం గంగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ప్రముఖ వ్యాపారవేత్త మండల కాంగ్రెస్ యువ నాయకులు దాసరి మధుమోహన్ రెడ్డి (మధు బాబు) ఆధ్వర్యంలో ఆదివారం ఈ దిగువ తెలిపినవారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా యామాల, ముత్యాలరావు, ఉపాధ్యక్షులుగా బండారు మారేశ్వరరావు, కార్యదర్శిగా కొడపాక గాంధీ, కార్యవర్గ సభ్యులుగా వాడే మల్లేశ్వరరావు, గజవెల్లి శివయ్య, ఒరుగంటి వీరయ్య, చిమట వెంకటేశ్వరరావు, కుమార్కు మోహన్ రావు, రాయలవరపు వరప్రసాద్, మక్కల చిలక రాజు, గుంజి నాగేశ్వరావు, మద్దిశెట్టి శ్రీను, షేక్ కాసిం, దేవల ఆదినారాయణ, కోటమర్తి జవహర్లాల్ లను యాకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీగా ఎన్నికైన అందర్నీ యువ నాయకులు దాసరి మధుమోహన్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి అందరినీ అభినందించారు. అందరూ ఐకమత్యంగా ఉండి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్లు కు మనమందరం తోడు నీడగా ఉండాలని మధుమోహన్ రెడ్డి కోరారు.

**- లడ్డూను దక్కించుకున్న చెన్నకేశవరావు.**



గంగారం యాదవ బజార్లో గణపతి నవరాత్రుల సందర్భంగా గణనాథుని చేతిలో లడ్డుతొమ్మిది రోజులు పాటు పూజలు నిర్వహించి చివరిరోజైనా ఆదివారం రాత్రి శ్రీకృష్ణ వినాయక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన యాలం పాటలో 60 వేల రూపాయలకు లడ్డూను గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కోలగట్ల చెన్నకేశవరావు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా లడ్డు దక్కించుకున్న చెన్నకేశవరావును శ్రీకృష్ణ వినాయక కమిటీ వారు అభినందించారు.

## చెప్పేది కొండంత... చేసేది గోరం...

**- యూరియా పంపిణీలో అధికారుల పొంతనలేని లెక్కలు**

**- ఖరీఫ్ పంట కాలం పూర్తవుతున్నా పావలా వంతు కూడా రైతులకు చేరని యూరియా**

**- ఖరీఫ్ పంట కాలానికి ఒక యూరియా బస్తా కూడా అందని వందలాది మంది రైతులు**

**పెనుబల్లి,సెప్టెంబర్ 07,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రెండు సహకార సంఘాలైన పెనుబల్లి,పాత కారాయిగూడెం సహకార సంఘాల పరిధిలో 33 గ్రామ పంచాయతీల్లోని 44 గ్రామాలకు చెందిన రైతాంగానికి ఇప్పటివరకు ప్రభుత్వం పంపిణీ చేసిన యూరియా కేవలం 660 టన్నులు, కేవలం 13 వేల 200 బ్యాగులు మాత్రమే ఇప్పటివరకు రైతులకు అందజేశారు మండలంలో 33 గ్రామపంచాయతీలో పరిధిలోని 44 గ్రామాల రైతాంగానికి అవసరమైన సుమారు 5 వేల టన్నులు (1 లక్ష యూరియా బస్తాలు అవసరం కాగా ఇప్పటివరకు కేవలం మండల పరిధిలోని రెండు సొసైటీల ద్వారా 660 టన్నుల (7200)మాత్రమే ఇవ్వడం పట్ల రైతులు లబోధిబోమంటున్నారు. మండల పరిధిలోని పాత కారాయిగూడెం పరిధిలో 14 గ్రామ పంచాయితీలు వాటి పరిధిలో 21 గ్రామాలు ఉండగా ఖరీఫ్ వ్యవసాయ కాలం ప్రారంభమైన నాటి నుండి వారానికి, పది రోజులకి 10 టన్నుల యూరియా అంటే కేవలం 200 యూరియా బస్తాలు పంపిణీ చేస్తున్నారు.వచ్చిన 200 బస్తాలు ఒక్కో గ్రామ పంచాయితీకి సగటున 14 యూరియా బస్తాలు మాత్రమే వస్తాయి. 21 గ్రామాలకు గాను ఒక్కో గ్రామానికి కేవలం 9.5 యూరియా బస్తాలు చొప్పున మాత్రమే పంపిణీ చేస్తున్నారు.అదే విధముగా మండల పరిధిలోని పెనుబల్లి సహకార సంఘం పరిధిలో ఉన్న 19 గ్రామ పంచాయతీల్లో ఉన్న సుమారు 25 గ్రామాలకు గాను గ్రామానికి పది బస్తాలు చొప్పున మాత్రమే నేటి వరకు యూరియా బస్తాలు పంపిణీ చేయడం జరిగింది. యూరియా కొరత రైతాంగాన్ని తీవ్రంగా వేదిస్తున్నప్పటికీ జిల్లా మంత్రులు తమకు పట్టనట్టుగా ప్రవరిస్తుండటంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంత్రులు రాజకీయ నాయకులు చెప్పే మాటలకు చేసే చేతలకు పొంతన లేకుండా ఉండటంతో రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా అనేక ఛానల్ల ద్వారా వేలాది టన్నులు వివిధ దిగుమతి అవుతుందని అనేక వారాల నుండి చెప్పడమే తప్ప ఆచరణలో అమలు కాకపోవడంతో యూరియా కోసం ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న రైతాంగానికి నిరాశే మిగులుతుంది. మరొక నెలలో ఖరీఫ్ వరి పంట కాలం ముగియ వస్తున్నప్పటికీ కనీసం కేజీ యూరియా కూడా అందని రైతులు అనేక గ్రామాల్లో వందలాదిమంది ఉన్నారు. సహకార



సంఘాలకు సహకార సంఘ ఉద్యోగులకు, వ్యవసాయ అధికారులకు, తలలో నాలుక లాగా ఉంటూ నిత్యం ఫోన్లో టచ్ లో ఉన్న నాయకులకు,బడాబడా రైతులకు మాత్రమే యూరియా వచ్చే సమాచారాన్ని ఇవ్వడం వలన ఎన్నిసార్లు యూరియా పంపిణీ చేసినా కేవలం నాయకులకు,బడా బడా రైతులకు మాత్రమే యూరియా అందుతుంది తప్ప చిన్న చిన్న రైతులకు,ఎకరం అరెకరం ఉన్న రైతులకు మాత్రం యూరియా అందడం లేదు.యూరియా తగినంతగా అందుబాటులో లేకపోవడం వలన గత్యంతరం లేక కాంప్లెక్స్ ఎరువులను వాడుతూ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అధికంగా కాంప్లెక్స్ ఎరువులను వాడడం వలన పెట్టుబడి ఎక్కువ అవ్వడమే కాకుండా అనేక చీడపీడలకు గురవుతున్నాయి. దీనివలన రైతులు ఎక్కువ మొత్తంలో పై మందులను పిచికారి చేయడం వల్ల పెట్టుబడి ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతుంది ఈ ప్రభావం ఖరీఫ్ వరి దిగుబడిపై తీవ్ర ప్రభావాన్ని చూపనుంది. అదేవిధంగా ఉద్యానవన పంటలైన మామిడి ఆయిల్ ఫామ్ నిమ్మ జామ కూరగాయలు పంటలకు ఖరీఫ్ కాలంలోనే రైతులకు యూరియా ఎక్కువగా అవసరం అవుతుంది. కానీ యూరియా దొరకకపోవడంతో ఉద్యానవన పంటలు రైతులు కూడా యూరియా కోసం అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా మామిడి తోటల రైతులు వర్షాకాలంలో సూపర్,యూరియా, పొటాష్ ఎరువులు వేయడం ద్వారానే, నాణ్యమయిన,అధిక దిగుబడులు వస్తాయని వారి నమ్మకం కానీ వేలాది ఎకరాల్లో మామిడి తోటలు ఉన్న పెనుబల్లి మండలం రైతాంగానికి తగినంత యూరియా లభించకపోవడంతో వారు సైతం కాంప్లెక్స్ ఎరువుల పైన ఆధారపడి ఉన్నారు.అనేకమంది చిన్న,సన్న కారు రైతులు పొటాష్ ధరలు చుక్కలను చూస్తుండటంతో దానికి ప్రత్యామ్నాయంగా అనేక సంవత్సరాలుగా యూరియాను వాడడం వలన కొంత పెట్టుబడి భారాన్ని తగ్గించుకొని వ్యవసాయం సాగిస్తూ వస్తున్నారు.కానీ ఈ ఖరీఫ్ కాలంలో రైతులకు మాత్రం యూరియా కొరత తీవ్ర నిరాశను నష్టాన్ని మిగులుస్తుంది అని వారు లబోధిభోమంటున్నారు.జిల్లా మంత్రులు అధికార యంత్రాంగం ఇప్పటికైనా మండల రైతాంగం యొక్క యూరియా అవసరాలను,సమయాన్ని పరిగణనలోకి తీసుకొని రైతులకు అవసరమైనప్పుడు అందించినప్పుడు మాత్రమే అధిక దిగుబడులు పొందగలుగుతామని ఆ దిశగా యూరియాని అందజేయాలని రైతులు కోరుతున్నారు.

# సత్తుపల్లి వార్త

## వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించండి..

**- 8వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా..**

**- బికేఎంయు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ దండు**


**వేంసూర్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:**



వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని,ప్రతి మహిళకు మహాలక్ష్మి పథకం ద్వారా 2500 ఇవ్వాలని, ఇందిరమ్మ భరోసా పథకం 12000 అందరికి ఇవ్వాలని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, వృధాప్య వితంతు పెన్షన్లు 4000 పెంచాలని, వికలాంగ పెన్షన్ 6000 పెంచాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి కూలీకి పెన్షన్ నెలకు 6000 రూపాయలు ఇవ్వాలని, ప్రతి కూలీకి ఐదు లక్షల రూపాయలు ఉచిత ఇన్సూరెన్స్ ఇవ్వాలని, ఉపాధి హామీ పథకాన్ని కాపాడాలని నిధులు కేటాయించాలని, ఈ నెల 8వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దండు ఆదినారాయణ విజ్ఞప్తి చేశారు. ఆదివారం రోజు వేంసూర్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ కూలీలు సామాన్యులు బతకలేని పరిస్థితి ఏర్పడిందని, ధరల మీద ధరల పెరిగి సామాన్యుడు పరిస్థితి దయనీయంగా మారిందని తొమ్మిది రకాల నిత్యావసర సరుకులు సబ్సిడీపై ఇవ్వాలని, ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్కె.రంజాన్ బి,కౌన్సిల్ సభ్యులు కిన్నెర మారయ్య, కృష్ణమ్మ, అనురాధ, ప్రియాంక, రజిని, ఉబమ్మ, ఎస్కె లాల్ మహమ్మద్, మున్నీసా తదితరులు పాల్గొన్నారు.

## దూళ్ల కొత్తూరు గ్రామంలో దశ దీన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

**వేంసూర్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:**



వేంసూరు మండలం లోని దూళ్ల కొత్తూరు గ్రామం లో ఆదివారం రోజు పర్వతనేని అంజిబాబు అత్తయ్య కలపాల సీతమ్మ దశ దిన కర్మ కార్యక్రమం లో పాల్గొని,వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఇమ్మనేని ప్రసాద్ రావు, జెల్ది జగన్మోహన్ రావు, వేంసూరు మండలం దుళ్ల కొత్తూరు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు, గ్రామస్తులు వీరయ్య, శ్రీను, వెంకట్రావు, సురేష్ పాల్గొన్నారు.

# రైతులు యూరియా కోసం ఆందోళన చెందవద్దు

**రైతుల ఇబ్బందులను గమనించి ప్రత్యేకంగా 34 కేంద్రాలు ఏర్పాటు**

**37 కేంద్రాల ద్వారా రైతుల కు అందించేందుకు చర్యలు**

**కూసుమంచి ఏడిఏ యం.సతీష్ వెల్లడి**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):*

రైతులు యూరియా కోసం ఆందోళన చెందనవసరం లేదని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు యం. సతీష్ వెల్లడించారు. ఆదివారం నాచేపల్లి, నేలకొండపల్లి, రాజేశ్వరపురం, రాజారాంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా పంపిణీ చేస్తున్న యూరియాను ఆయన పరిశీలించారు. పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఏడిఏ సతీష్ మాట్లాడుతూ పాలేరు డివిజన్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు ప్రత్యే కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం పాలేరు డివిజన్ 17 సొసైటీలు ఉండగా రైతులకు యూరియా ను సకాలంలో అందించాలనే ఉద్దేశ్యంతో కొత్తగా 34 ప్రత్యేక కేంద్రాలను ప్రభుత్వ అనుమతులతో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రైతులకు అందుబాటులో ఉండేందుకు కేంద్రాలకు కేటాయించిన గ్రామపంచాయతీల రైతులు ఆకేంద్రంకు వెళ్లి యూరియా ను తీసుకునేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఆదివారం 100 టన్నుల యూరియాను 19 కేంద్రాల ద్వారా పంపిణీ చేసినట్లు చెప్పారు. సోమవారం మరో 240 మెట్రిక్ టన్నుల యూరియాను 37 కేంద్రాలలో పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన చెప్పారు. గత ఏడాది 25,176 టన్నులు కాగా ఈ సీజన్ లో ఇప్పటి వరకు 25,261 అందించినట్లు చెప్పారు. గత సీజన్ కంటే ఈ సీజన్ ఇప్పటి వరకు దాదాపు 85 మెట్రిక్ టన్నుల యూరియాను అధికంగా అందించినట్లు చెప్పారు. రైతులు నానో యూరియా దాదాపు 80 శాతం వినియోగం ఉంటుందని, యూరియా మాత్రం కేవలం 30 శాతం మాత్రమే వినియోగం ఉంటుందన్నారు. రైతులు నానో యూరియాను పిచికారి చేసే విధానంను అలవర్చుకోవాలని ఆయన చెప్పారు. యూరియా పంపిణీ కి సహకరిస్తున్న అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కనకం నరసింహారావు, మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఏఈవో అవినాష్, సొసైటీ సీఈవో ఖమ్మం వెంకటేశ్వర్లు, సిబ్బంది కనపర్తి నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆరెగూడెం పాఠశాలకు అవార్డుల పంట

**వివిధ విభాగాలలో ఆరు అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులు**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):*

ఆరెగూడెం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అవార్డుల పంట పండింది. ఒకటి.. కాదు రెండు కాదు ఏకంగా ఆరు అవార్డులను ఆ పాఠశాల కైవసం చేసుకుంది. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని ఆరెగూడెం ప్రభుత్వ పాఠశాల జిల్లాలోనే ఆదర్శంగా నిలుస్తుంది. ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాలో వివిధ కేటగిరిలో అవార్డులను సొంతం చేసుకున్నారు. పాఠశాలలో 32 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో 66 మందిని చేర్పించి నమోదు లో అత్యధిక మార్కులతో అవార్డును సొంతం చేసుకున్నారు. అదే విధంగా పదో తరగతి ఫలితాలలో నూరు శాతం సాధించిన విభాగం, తెలుగులో 80 శాతం అత్యధికంగా మార్కులు సాధించిన విభాగంలో, ఇంగ్లీషు లో 75 శాతం మార్కులు ఖిసాధించిన విభాగంలో. అదే విధంగా బడి బాగు కోసం విద్యార్థులకు ప్రత్యేక ఆటో సౌకర్యం, మరియు ట్యూటర్ ను సొంత ఖర్చులతో ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర మరియు జిల్లా స్థాయి అవార్డులను సొంతం చేసుకున్నారు. రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు అందుకున్న





ఆరెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. చలపతిరావు తో పాటు జిల్లా స్థాయి అవార్డులు అందుకున్న అదే పాఠశాలకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సన్మానించారు. ఒకే పాఠశాల కు ఆరు అవార్డులను . సొంతం చేసుకోవటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## మండల ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా పివి చలమయ్య ఏకగ్రీవంగా ఎన్నిక

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):*

నేలకొండపల్లి మండల ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షుడుగా పసుపులేటి వెంకట చలమయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం నేలకొండపల్లి నందు మండల ట్రాలీ ఆటో యూనియన్ సంఘ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన కమిటిని ఎన్నుకున్నారు. మండల ట్రాలీ ఆటో యూనియన్ సంఘం గౌరవ అధ్యక్షుడుగా వెన్నపూసల సీతారాములు, అధ్యక్షుడుగా పీ.వీ.చలమయ్య, ఉపాధ్యక్షుడుగా సీహెచ్.గోపి, ప్రధాన కార్య దర్శిగా జాలా సాయి, కార్యదర్శిగా మాలోత్ శివ, కోశాధికారి గా మామిడి ఉపేందర్, ప్రచార కార్యదర్శిగా జాలారి, కార్యవర్గ సభ్యులుగా వెంకన్న, మామిడి లవన్, సైదులు, నాగరాజు, రాము లను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. అనంతరం, నూతన కార్యవర్గం పలు తీర్మానాలను ఆమోదించింది. ఈ సమావేశంలో ఆటో యూనియన్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.



## నిమజ్జన వేడుకల్లో అపశ్రుతి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త*

వినాయక నిమజ్జన వేడుకల్లో అపశ్రుతి చోటుచేసుకుంది. శనివారం రాత్రి నేలకొండపల్లి గ్రామం నందు వినాయకుడుని నిమజ్జనం కోసం ఊరేగింపుగా తీసుకు వెళ్లేందుకు ఏర్పాటు చేసుకున్న ట్రాక్టర్ నందు ప్రమాదవశాత్తు ట్రాక్టర్ వాహనంలోని జనరేటర్లో మంటలు చెలరేగడంతో అఖిల్ అనే యువకుడికి గాయాలయ్యాయి. వెంటనే అతడిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యులు మెరుగైన చికిత్స కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.






## ప్రశ్నించే గొంతుక మూగబోయింది.!

**కామ్రేడ్ "జియావుద్దీన్" కి ఘన నివాళి.**

*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 07 (ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామానికి చెందిన మాజీ ఉపాధ్యాయులు, ప్రజల సమస్యలపై ప్రతి క్షణం ప్రశ్నించే గొంతుకగా నిలిచిన కామ్రేడ్ సయ్యద్ జియావుద్దీన్ శనివారం రాత్రి గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన మరణంతో సుబ్లేడు గ్రామం సహా, మండలంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విద్యారంగంలో సేవలందించి, పదవీ విరమణ అనంతరం కూడా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన జియావుద్దీన్ కు బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు ఆర్మీ రవి(బానోతు రవి) ఖమ్మం ముస్తాఫ్ నగర్‌లోని వారి నివాసానికి వెళ్లి పార్థివదేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ – గ్రామీణ ప్రజల కోసం పోరాడిన గొప్ప ఉపాధ్యాయుని కోల్పోయామని ధైర్యసాహసాలు, నిజాయితీ ఎప్పటికీ మరువలేనివి అన్నారు.



## జాస్తిపల్లి బీసీ కాలనీలో హ్యాండ్ బోరు ప్రారంభించిన కొత్తగట్టు ఎలీషా శ్రీనివాస్

*కామేపల్లి, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలోని బి సి కాలనీ లో యునైట్ వన్ సేవ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి హ్యాండ్ బోరును



ఆదివారం ప్రారంభించారు. కాలనీవాసు లకు తాగునీటి సౌకర్యార్థం హ్యాండ్ బోర్‌వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కె.ఎలీషా శ్రీనివాస్, రూతు, యునైట్ వన్ సేవ సొసైటీ ప్రెసిడెంట్ కె.నీల్ కుమార్, సెక్రటరీ కె.నిరంజన్, గ్రామ పెద్ద లు దేవండ్ల రామకృష్ణ, ఆనందరావు, నాగయ్య, గుండ్ల రమేష్, రాంబాబు, ఖమ్మం కు చెందిన సందీప్, రఘు, కాలనీ వాసులు పాల్గొన్నారు. కాగా హ్యాండ్ బోరు ఏర్పాటు చేసి తాగునీటి సదుపాయం మెరుగు పరిచి నందుకు యునైట్ వన్ సేవ సొసైటీకి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలి

*టేకుమట్ల సెప్టెంబర్ 07 (ప్రభాతవార్త):*

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికలాంగుల సమస్యల పరిష్కారం కొరకు నేడు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు పెన్షన్లకు 4 వేల నుండి 6 6000 వరకు పెంచాలి అలాగే వృద్ధులకు, వితంతులకు, ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు, చేనేత కార్మికులకు 2000 నుండి 4 వేల వరకు ఇస్తానని చెప్పి గద్దనెక్కిన ప్రభుత్వం ఇప్పటివరకు ఆ హామీలు అమ్ములు పరచలేదని, మోసం చేసిన ప్రభుత్వానికి నేడు జరిగే మహాధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో పెన్షన్ లబ్ధిదారులు హాజరై తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేబెగుంట్ల శంకర్ మాదిగ, వికలాంగుల సంఘం మండల అధ్యక్షులు అంబుల కుమార్, మండల ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శంకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణా మొత్తానికీ అశ్వారావుపేట చివరైపోయింది

(మొదటి పేజీ తరువాయి..)

ఐతే ఆదివారం నాడు స్థానిక యూనిట్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో "అశ్వారావుపేటకు రిఫైనరీ" లేదనే విషయాన్ని తేల్చివేప్పేయడంతో రైతాంగం ఒక్కసారిగా నివ్వెరపోయింది. అశ్వారావుపేట అనేది రాష్ట్రానికి మారుమూలయిందనీ, అందుకే సిద్దిపేట దాదాపు ఖాయమనీ మంత్రి స్పష్టం చేశారు. సిద్దిపేటకు పోయినంతమాత్రానా.,లేదా అశ్వారావుపేటకు రానంత మాత్రానా.,దీన్లోని ప్రభుత్వ నిర్ణయాలనేవి వారి పాలనాసౌలభ్యం మేరకు ఉంటాయి కాబట్టి విమర్శ సహేతుకం కాకపోవచ్చు. తుమ్మల సయితం ఈ ప్రాంత వాసిగా అంతటి ప్రతిష్టాత్మక యూనిట్ ఇక్కడికి తేవాలని తాపత్రయపడలేదని ఎలా అనుకోగలం. ఆయనకూ ఈ కాంక్ష ఉంటుంది. ఐతే రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ పరంగా ఉండే చిక్కులు సవాళ్ల ఈ ఆశయానికి అటంకమైఉండొచ్చు కూడా. అది వేరే విషయం. ఇందులో ఎవర్నీ కార్నర్ చేయాలని ప్రయత్నించడం అంత మంచిది కాదు. ఐతే ఇన్ని లక్షల టన్నుల క్రూడాయిల్ ఉత్పత్తులున్న ప్రాంతాన్ని వదిలేసి, రాప్రొడక్ట్ ప్రశ్నార్థకమంటూ రకరకాల చర్చలు అనుమానాలు అందరిలో ఉన్న పరిస్థితుల్లో ఈ సిద్దిపేట నిర్ణయం సరైనదా కాదా అనేదే ఇప్పుడు ప్రధానంగా ప్రతీ ఒక్కరూ ఆలోచిస్తున్న అంశం.

**"సిద్దిపేట" ఎంతవరకూ సమంజసం**

ఈ వ్యాసారంభంలో అనుకున్నట్లుగా అశ్వారావుపేట..అప్పారావుపేట యూనిట్లు రానున్న మూడేళ్లలో గరిష్టంగా సాలీనా లక్ష టన్నుల క్రూడాయిల్‌ని ఉత్పత్తి చేస్తాయి. "ఎడిబులాయిల్ రిఫైనరీ" కి ఈ ముడి సరుకే మూలాధారమనే విషయం తెలియంది కాదు. ఇదే సిద్దిపేట విషయానికొస్తే అందుబాటులో ఉన్న సమాచారం మేరకు ఇంతపెద్దమొత్తంలో అక్కడ క్రూడాయిల్ ప్రొడక్షన్ ఉండదనే అంటున్నారు. కొందరు విమర్శకుల అంచనా ప్రకారం పరిశీలిస్తే.,ఈ సిద్దిపేట ఫ్యాక్టరీ మనుగడ మరికొద్దినెలల్లోనే తేలిపోతుందట. చాలా చోట్ల తోటలూ పీకేస్తున్నారనేది ఓ వాదన. సరే ఇందులో వక్రీకరణలు కూడా ఉండి ఉండవచ్చు. పాలకుల ఆలోచనలమేరకు అక్కడి ఫ్యాక్టరీ అక్కరకూ రావచ్చేమో చెప్పలేం కూడా. కీడెంచి మేలెంచమంటారు.,ఒకవేళ ముడిపామాయిల్ కొరత, తద్వారా చాలినంత క్రూడాయిల్ అందుబాటులో లేని పక్షంలో.,అశ్వారావుపేట ప్రాంతం నుంచి గత్యంతరం లేని పరిస్థితుల్లో ఈ క్రూడాయిల్‌ని సిద్దిపేటకు రవాణా చేయాల్సిందే. అన్నికోట్లు పెట్టి కట్టుకున్న రిఫైనరీని ఖాళీగా ఉంచుకోలేరు కదా. మరి అలాంటి పరిస్థితే ఎదురైతే రవాణా ఖర్చులు తడిసిమోపెడు కావా.,ఏదో రాష్ట్రం నడిబొడ్డున సిద్దిపేట ఉన్నదని ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటే అప్పుడైనా అవస్థలు తప్పవుకదా అనే అనుమానాలూ.,విమర్శలూ చాలాకాలంగా ఉన్నవే. ఐతే ఇదేపాయింట్‌కి సంబంధించి మరో ఆసక్తికర ధృవపడని వార్త ఒకటి వెలుగులోకి వస్తున్నది. అదేమంటే.,"అశ్వారావుపేట..అప్పారావుపేట ఫ్యాక్టర్లల్లో ఆడిన క్రూడాయిల్‌ని" ఎట్టి పరిస్థితుల్లోనూ సిద్దిపేటకు రిఫైనరీ అవసరాలకు తరలించబోమని, ఇక్కడిదాన్ని ఇక్కడే అమ్మేస్తామని ఆయిల్‌ఫెడ్‌లోని కొందరు ప్రతిపాదించినట్లు తెలిసింది. ఇదే జరిగితే ఫర్వాలేదు. సిద్దిపేట యూనిట్ క్రూడాయిల్ ఉత్పత్తిలో స్వయంసమృద్ధి సాధిస్తే అంతకన్నా కావలసింది ఏముంటుంది. కానీ ఇది అనుకున్నది అనుకున్నట్లు జరుగుతుందా అనేదే ఇక్కడ ప్రధానం. ఏదో తొలిరోజుల్లో ఇలాంటి మాటలు చెప్పి, తీరా సిద్దిపేటకు స్థానిక రామెటీరియల్ తరలించుకుపోతే మాత్రం మళ్ళీ అందరికీ ఈ పర్యవసానం ఆర్థికభారమే.

**మేకినిండియా చెప్పిందేంటి**

పివి నరసింహారావు ప్రధానిగా ఉన్న కాలంలోని "1991 జాతీయ పారిశ్రామిక విధానం" గానీ.,ప్రస్తుత నరేంద్రమోది "మేకినిండియా" నినాదం గానీ స్థూలంగా చెబుతున్నదేమిటో ఒక్కసారి గమనిద్దాం. ఈరెండు పాలసీలకు అక్కడక్కడ చిన్నచిన్న వైరుధ్యాలున్నప్పటికీ.,రెంటిలోనూ మేధావులు పొందుపరచింది ఒక్కటే. అదే "మారుమూల ప్రాంతాల పారిశ్రామికీకరణ". కేవలం రవాణా సదుపాయాల కోణంలో లాజిస్టికల్ డ్రాబ్యాక్స్‌ని వంకగా చూపుతూ.,గ్రామీణ ఆర్థిక పురోగతిని దెబ్బతీయరాదని కేంద్ర ప్రభుత్వాలు చాలా ప్రబలంగా చెప్పాయి. సాధ్యమైనంతలో ప్రత్యేకించి ఏదేని ఒక ఉత్పత్తికి స్థానిక వనరులు పూర్తిగా అందుబాటులో ఉన్నట్లయితే మాత్రం తప్పనిసరిగా భారీ పరిశ్రమలను సయితం పల్లెల్లోనే స్థాపించాలని ఈ రెండు పాలసీల్లో కామన్‌గా పొందుపరిచడం జరిగింది.

ఇది ఖచ్చితంగా మన వ్యాసానికి పనికివచ్చేదే. ఎందుకంటే క్రూడాయిల్ సమృద్ధిగా ఉన్నది కనుక.,దాని అనుబంధ ఉత్పత్తులు కూడా ఇక్కడే నెలకొల్పడం సహేతుకమనే ఆ జాతీయ పారిశ్రామికీకరణ విధానాలు అంటున్నాయి. ఏదో రాష్ట్రనడిబొడ్డున పెట్టుకుంటే వ్యాపారానికి వీలనే ఒకేఒక కారణంతో మారుమూల ప్రాంతాల ఆర్థిక సమతుల్యతను విస్మరించడం తగదు. అలా అనుకుంటే గతంలో జలగం వెంగళరావు., ఇత్యాది మహనీయులు అనేక పరిశ్రమలను రాష్ట్రం నడిబొడ్డునే కాకుండా చివరన కూడా పెట్టారు. అంతదాకా ఎందుకూ.,1980 దశకం లో ప్రతిష్టాత్మక వ్యవసాయ కళాశాలతో పాటు గా, ఉద్యానవపరిశోధనా కేంద్రం, కొబ్బరివిత్తనోత్పత్తిక్షేత్రం అవన్నీ అశ్వారావుపేటకు తెచ్చి కీర్తిని నిక్షిప్తపరచుకున్నదెవరు. ఆనాటి యువ మంత్రిగా ఇదే తుమ్మల నాగేశ్వరరావా కాదా. అశ్వారావుపేట ఆనాడు మరింత మారుమూలన ఉన్నది కదా.




## విద్యార్థుల్లో భావ వ్యక్తీకరణ నైపుణ్యం అవసరం

**ఐపిఎస్ అధికారి సురేంద్ర కుమార్**

**ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :**

విద్యార్థుల్లో భావ వ్యక్తీకరణ నైపుణ్యం అవసరం, పోటీ తత్వం కలిగి ఉండి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చే విధంగా విద్యార్థులు ఎదగాలని ఐపిఎస్ అధికారి సురేంద్ర కుమార్ అన్నారు.సర్వజ్ఞ కళాశాలలో జిల్లా స్థాయిలో వక్తృత్వ వ్యాస రచన పోటీలు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారి మంగళాశాసనాలలో టి. ఆర్. ఎస్ .ఎం.ఎ అనుబంధ పాఠశాలల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందించారు.వక్తృత్వ వ్యాస రచన పోటీలలో విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభ పాట వాళ్లను ప్రదర్శించవచ్చని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ఎటువంటి పోటీలు ఎంత దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వజ్ఞ విద్యా సంస్థల డైరెక్టర్ ఆర్. ఎ. నాగేంద్ర కుమార్, టి ఆర్ ఎస్ ఎం ఎ జిల్లా ప్రెసిడెంట్ జి కాంతారావు , దేవ వాసుదేవరావు , దేవకి రూపా , తెలంగాణ నారాయణ స్కూల్ మేనేజ్మెంట్ చంద్రశేఖర్, డాక్టర్ చక్రి స్కూల్ మేనేజ్మెంట్ చక్ర ,గ్రామర్ స్కూల్ మేనేజ్మెంట్ ,ఆదర్శ స్కూల్ డైరెక్టర్ కిరణ్ ,బి కౌశిక్ శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి సమస్త నిర్వాహకులు కృతజ..తలు తెలియజేశారు.

# వన ప్రేమికుడు పూనెం నాగరాజు

**కర్తవ్య నిర్వహణలో నిబద్ధత**

**బాధ్యతల పట్ల అంకుటిత దీక్ష**

**అడవికి ప్రాణం పోసిన ఉద్యోగి**

**వనాలుగా మారి అడవుల్లో కలిసిన ప్లాంటేషన్**



**అశ్వాపురం,ప్రభాతవార్త,సెప్టెంబర్7**

అటవీ శాఖలో ఉద్యోగం అంటే కత్తిమీద సాములా ఉన్న పరిస్థితులలో ప్రకృతినే ప్రాణంగా భావించి ఉద్యోగ బాధ్యత తో గత పదిహేను సంవత్సరాలుగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ విధులను నిర్వర్తిస్తూ అడవిని రక్షి స్తూ,కొత్త వనాలను, కృత్రిమంగా కొత్త అడవులను సృష్టిస్తూ పలు అవార్డులను అందుకున్న వన ప్రేమికుడు పూనెం నాగరాజు గిరిజన గ్రామంలో,పచ్చని అడవి మధ్య పుట్టిన పూనెం నాగరాజుకు చిన్నప్పటి నుండి ప్రకృతి అంటే ప్రేమ ఎక్కువ.చిన్నప్పటి నుండి విద్యారంగంలో రాణిస్తూ బోటనీ లో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు.ఈ క్రమంలో 2010 వ సంవత్సరంలో తన 24 వ ఏట అటవీ శాఖలో వచ్చిన ఉద్యోగవకాశాల్లో మొదటి ప్రయత్నంలోనే మూడు ఉద్యోగాలను సాధించాడు ఈ క్రమంలో ఫారెస్టు బీట్ ఆఫీసర్ గా ఖమ్మం, పాల్వంచ, రేంజ్ లలో, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గా భద్రాచలం రేంజ్ లో ఎంపిక అయ్యాడు. 2010 వ సంవత్సరంలో భద్రాచలం రేంజి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గా విధుల్లో చేరాడు.ఆ రోజు నుండి ఈ రోజు వరకు పూర్తిగా ఏజెన్సీ ప్రాంతంలోనే విధులు నిర్వర్తిస్తూ అటవీ భూములను వందల హెక్టార్ లలో అన్యాక్రాంతం కాకుండా కాపాడుతూ తన కర్తవ్యాన్ని అంకుటిత దీక్ష తో నిర్వహిస్తున్నాడు.తన 15 ఏళ్ల సర్వీస్ లో ఎన్నో ఆటుపోట్లను, ఎన్నో ఒడిదొడుకులు, రాజకీయ ఒత్తిడులు, స్వార్థపూరిత కుట్రలకు గురిచేసినా పట్టువదలని సంకల్పంతో అడవిని అన్యాక్రాంతం కాకుండా ,అన్యాక్రాంతం అయిన భూములను తిరిగి స్వాధీనం చేసుకొని నూతనంగా ప్లాంటేషన్ చేపించి అడవులను సృష్టించి,పలువురి మెప్పు పొందాడు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోను మొక్కవోని ధైర్యంతో ఎన్ని కష్టాలు,బెదిరింపులు వచ్చినా తట్టుకొని తన బాధ్యతలను నిర్వర్తించాడు.తను అటవీ శాఖలో విధుల్లో చేరిన దగ్గరనుండి ఉన్నత అధికారుల నియమ నిబంధనలను తూ చా తప్పకుండా పాటిస్తూ గడచిన పదిహేను సంవత్సరాలుగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు..వీరి 15 సంవత్సరాల సర్వీసు కాలంలో కర్తవ్య నిర్వహణ లో ఎన్ని కష్టాలొచ్చినా, నష్టాలు వచ్చినా వందల హెక్టార్ల అటవీభూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడి నూతనంగా ప్లాంటేషన్ చేపించారంటే ఉద్యోగం పట్ల వీరికి ఉన్న బాధ్యత, చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చు.కరోనా లాంటి కష్టకాలంలో కూడా ఎన్ని అనారోగ్య సమస్యలు ఎదురైనా నిరంతరం శ్రమించాడు.ఇప్పటివరకు నాగరాజు నిర్వర్తించిన విధులకు గాను,చేసిన సేవలకు గాను,నూతన ప్లాంటేషన్ కు గాను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా,జిల్లా ఫారెస్ట్ అధికారి చేతుల మీదుగా డివిజన్ అటవీ అధికారుల చేతుల మీదుగా తను నిర్వర్తించిన విధులకు,బాధ్యతకు ఉత్తమ ఉద్యోగి గా అవార్డులు ప్రశంసా పత్రాలు పొందినాడు.ఇటీవల స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కూడా విధుల్లో తను కనపరిచిన ప్రతిభకు గాను ఉత్తమ ఉద్యోగి గా ప్రశంసాపత్రం లభించింది.అటవీ శాఖలో ఉద్యోగం అంటేనే ప్రకృతి ఒడిలో సవాళ్లతో కూడుకున్నది. తను అడవులను రక్షించడానికి వన్యప్రాణులను కాపాడటానికి అక్రమ మైనింగ్ చెట్ల నరికివేత వంటి వాటిని అరికట్టడానికి నిరంతరం కృషి చేసాడు.పోడు భూముల వివాదాలు ఉన్న ప్రాంతాల దాదాపు వారి జీవితంలో కొన్ని సవాళ్లు అయితే గ్రీన్ వారియర్ అని పిలవబడే ఈ నాగరాజు అటవీ సంరక్షణలో కీలకపాత్ర పోషిస్తూనే నిరంతరాయంగా పనిచేస్తూ తన వృత్తిని నిర్వహి స్తున్నాడు. అడవులలో సుదూర ప్రయాణం గుట్టలు ఎక్కటం వంటి శారీరక శ్రమతో కూడిన పనులు నిర్వ ర్తించడం సంరక్షణకు అవసరమైన వనరులు లేకపోవడం తక్కువ సౌకర్యాలతో ఎక్కువ పనిచేయటం ఇతని నైజం.తన ఉద్యోగాన్ని బాధ్యతలను దైవంగా భావించి ఎన్నో అవార్డులు రివార్డులు అందుకున్న ఈ వన నాగరాజుకి సరైన ప్రోత్సాహంతో ప్రమోషన్ ఇస్తే మరింత రెట్టింపు ఉత్సాహంతో అటవీ సంరక్షణ బాధ్యతలు నిర్వర్తించే అవకాశం ఉంటుందని ప్రకృతి ప్రేమికుల మనసులో మాట.వివిధ శాఖల్లో చిన్నపాటి ఉత్తమ ప్రతిభ చూపినందుకే ప్రోత్సాహకంగా ప్రమోషన్ లు లభిస్తాయి.కానీ ఈ వన ప్రేమికుడిని ఉన్నతాధికారులు ఎప్పుడు కరుణిస్తారో వేచి చూడాలి మరి.

